RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 11 || సంచిక : 188 || ఆదిలాబాద్ || శనివారం, మే 04, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## వాట్సాప్ కొత్త పాలసీ రూల్స్

న్యూఢిల్లీ: త్వరలో వాట్సాప్ కొత్త పాలసీ రానుంది. ఈ పాలసీలోని రూల్స్ బ్రేక్ చేసే వారు ఇకపై చాట్ చేయలేరు. మీ అకౌంట్ కూడా బ్లాక్ అయిపోతుంది. మెటా ఆధ్వర్యంలోని మెసెజింగ్ యాప్ వాట్సాప్ భద్రతకు తొలి నుంచి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ఈ నేపథ్యంలోనే వాట్సాప్ కంపెనీ కొత్త పాలసీని తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. ఇందులో అనేక నియమ, నిబంధనలు ఉండనున్నాయి.ఇటీవలే 'వీ బీటా ఇన్ఫో( WeBetainfo ) కొత్త ఫీచర్ గురించి ఓ నివేదికను ప్రచురించింది. అంటే మీరు వాట్సాప్ రూల్స్ బ్రేక్ చేస్తే.. కొంత సమయం వరకు చాటింగ్ చేయలేరు. వాట్సాప్ యాప్ ఓపెన్ అవుతుంది.. కానీ అది పని చేయదు. అందులోని ఆప్షన్లన్నీ తాత్కాలికంగా పని చేయవు.వాట్సాప్ ఇప్పటికే మల్టీ ప్లాట్ ఫారమ్స్ లో మల్టీ ఆటోమెటెడ్ టూల్స్ ఇన్‌స్టాల్ చేసింది.

## రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలి

నిర్మల్, మే 3(ఎ.ఎం.ఎస్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 5న నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి సీతక్క అన్నారు.

జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ రోడ్డులో గల ఖాళీ స్థలంలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు.

# రాయబరేలిలో రాహుల్ నామినేషన్

- వెంట ఖర్గే, సోనియా, ప్రియాంక
- అమేథీ, రాయబరేలిపై కాంగ్రెస్ సస్పెన్స్ ముగింపు
- అమేథీలో కిశోరి లాల్ శర్మ అభ్యర్థిత్వం



రాయబరేలి/న్యూఢిల్లీ : కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తర ప్రదేశ్ రాయబరేలి నుంచి తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాయబరేలి లోక్‌సభ సీటుకు నామినేషన్ దాఖలుకు గడువు ముగియడానికి ఒక గంట ముందు రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అమేథీ, రాయబరేలిపై సస్పెన్స్‌కు శుక్రవారం ఉదయం తెర దించింది. గడచిన రెండు దశాబ్దాలుగా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించి రాయబరేలి స్థానానికి రాహుల్ అభ్యర్థిత్వాన్ని పార్టీ ప్రకటించింది. పొరుగున ఉన్న అమేథీ స్థానానికి గాంధీ కుటుంబ సన్నిహితుడు కిశోరి లాల్ శర్మను తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది.రాహుల్ గాంధీ 2019లో అమేథీ నియోజకవర్గంలో ఓడిపోయారు. కానీ ఆయన కేరళలోని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన ఈ దఫా కూడా ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ నెల 20న పోలింగ్ జరగనున్న రాయబరేలి నియోజకవర్గంలో నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రాహుల్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా ఉన్నారు.రాహుల్ బావగారు రాబర్ట్ వాద్రా కూడా ఆయన వెంట ఉన్నారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వారి కుటుంబం వెంట వెళ్లారు. ఆ నేతలు ముందు అమేథిలోని ఫుర్సత్‌గంజ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ తరువాత వారు పొరుగున ఉన్న రాయబరేలికి వెళ్లారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇండియా కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల కార్యకర్తలు రాహుల్‌కు అభినందనలు తెలియజేసేందుకు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.తన తల్లి సోనియా గాంధీ, నాన్నమ్మ ఇందిరా గాంధీ, తాత ఫిరోజ్ గాంధీ గతంలో ప్రాతినిధ్యం వహించిన రాయబరేలి స్థానం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారు. కాగా, రాయబరేలిలో తమ అభ్యర్థిగా దినేష్ ప్రతాప్ సింగ్‌ను భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రకటించింది. ఆయన 2019 లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీ చేతుల్లో ఓడిపోయారు. రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ చిత్రాలతో పోస్టర్లను గురువారం సాయంత్రం అమేథి జిల్లా గౌరిగంజ్‌లోని కాంగ్రెస్ కార్యాలయానికి తీసుకువచ్చారు.




# డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దోస్త్ నోటిఫికేషన్ విడుదల

### మూడు దఫాలుగా దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ
### ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

హైదరాబాద్ : రాష్ట్రంలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశానికి సంబంధించిన దోస్త్ నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మే 6 నుంచి మే 25 వరకు మొదటి ఫేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టనున్నారు.

రూ.200 రుసుంతో 'దోస్త్' రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించారు. మే 15 నుంచి మే 27 వరకు 'దోస్త్' వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 3న 'దోస్త్' మొదటి దశ సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టనున్నారు. జూన్ 4 నుంచి 10 లోపు 'దోస్త్' సెల్ఫ్ రిపోర్టుకు అవకాశం కల్పించారు. జూన్ 4 నుంచి జూన్ 13 వరకు 'దోస్త్' సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టనున్నారు.రూ.400 రుసుంతో 'దోస్త్' సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించారు. జూన్ 4 నుంచి జూన్ 14 వరకు దోస్త్ సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు ఇవ్వనున్నారు. జూన్ 18న దోస్త్ రెండో దశ సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపడతారు. జూన్ 19 నుంచి 24 వరకు 'దోస్త్' సెల్ఫ్ రిపోర్ట్ కు అవకాశం కల్పించారు. జూన్ 19 నుంచి 25 వరకు 'దోస్త్' మూడో దశ రిజిస్ట్రేషన్ చేపట్టనున్నారు. రూ.400 రుసుంతో 'దోస్త్' మూడో ఫేజ్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించారు. జూన్ 19 నుంచి 25 వరకు దోస్త్ మూడో దశ వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. జూన్ 29న దోస్త్ మూడో దశ సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టనున్నారు.

# ఓటుకు నోటు కేసు విచారణ జూలైకి వాయిదా

హైదరాబాద్,మే 03 : తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ప్రతివాదులు కౌంటర్ ఫైల్ దాఖలు చేయకపోవడంతో కేసును జస్టిస్ బీఆర్. గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం జూలై చివరి వారానికి వాయిదా వేసింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆరెస్ మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు.గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. ఇది రాజకీయాలతో ముడిపడి ఉండటంతో కేసు బదిలీ కోరుతున్నామని జగదీశ్‌రెడ్డి తరుపు న్యాయవాది కోర్టుకు వివరించారు. అయితే కౌంటర్ తప్పకుండా వేయాలని తాముము ఆదేశించలేమని స్పష్టం చేస్తూ విచారణ వాయిదా వేసింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, సిద్ధార్థ లూథ్రాలు వాదనలు వినిపిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో చంద్రబాబు నాయుడిని కూడా నిందితునిగా చేర్చాలంటూ వైసీపీ ఎమ్మెల్సీ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది.




# వీడియో కాన్ఫరెన్స్ వద్దు
## .. నేరుగా కోర్టుకు హాజరుపరచాలి
### కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు కవిత

న్యూఢిల్లీ, మే 03 : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను కోర్టు ముందు హాజరుపరచనున్నారు అధికారులు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కోరారు కవిత. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు కవిత.ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు అధికారులు. ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు కవిత.ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని పొడించింది రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టుకు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

# బండ్ల గణేష్‌పై కబ్జా కేసు నమోదు



హైదరాబాద్ : కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణేష్‌పై కబ్జా కేసు నమోదైంది. బండ్ల గణేష్ తన ఇంట్లో అద్దెకు ఉంటూ ఫోర్జరీ డాక్యుమెంట్లతో 75 కోట్ల విలువైన ఇంటిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని.. హీరా గ్రూప్ చైర్మన్ నౌహీరా షేక్ ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు బండ్ల గణేష్‌పై ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.నౌహిరా షేక్ ఫిలింనగర్‌లోని తన ఇంటిని గణేశ్‌కు నెలకు రూ.లక్ష అద్దె చొప్పున కిరాయికి ఇచ్చారు. అయితే కొంతకాలంగా కిరాయి ఇవ్వకపోగా గుండాలతో తనను బెదిరిస్తున్నారని, తనను ఇంట్లోకి రానివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇంటిని ఖాళీ చేయాలని అడిగినందుకు ఫిబ్రవరి 15న తనను బెదిరించారని, గుండాలు, రాజకీయ నాయకుల సహాయంతో తన ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయగా, తనపైనే పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై ఆమె డీజీపీకి ఫిర్యాదు చేయడంతో బండ్ల గణేశ్‌పై ఫిలింనగర్ పోలీసులు ఐపీసీ 341, 506 సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు.

# ప్రజ్వల్ రేవణ్ణపై అత్యాచారం కేసు నమోదు

బెంగళూరు: హసన్ జిల్లా పంచాయతి మాజీ సభ్యురాలు ఒకరు జెడిఎస్ సిట్టింగ్ ఎంపి, హసన్ లోక్‌సభ అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణపై సంచలన ఆరోపణలు చేశారు. గడచిన మూడేళ్లుగా తనపై అనేకసార్లు అత్యాచారం జరిపిన ప్రజ్వల్ దాన్ని వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు. 44 సంవత్సరాల బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బుధవారం(మే 1) సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం..తాను జెడ్‌పి సభ్యురాలిగా ఉన్న కాలంలో వివిధ అభివృద్ధి పనుల కోసం ఎంపి, ఎమ్మెల్యే ఇంటికి వెళ్లేదానని బాధితురాలు తెలిపారు. 2021లో ఒక రోజు స్థానిక కళాశాలలో చదువుతున్న కొందరు విద్యార్థినులకు హాస్టల్ సీట్లు ఇప్పించడంలో సహాయం కోరేందుకు తాను ప్రజ్వల్ రేవణ్ణను కలిశానని ఆమె తెలిపారు.మరుసటి రోజు కలవాలని ఆయన చెప్పారని ఆమె తెలిపారు. మరుసటి రోజు తాను ఎంపిని హసన్‌లోని ఆయన కార్యాలయంలో కలిశానని ఆమె చెప్పారు. హాలులో చాలామంది ఉండడంతో మొదటి అంతస్తులో వేచి ఉండాలంటూ అక్కడి సిబ్బంది తనకు చెప్పారని ఆమె తెలిపారు. అక్కడ ఉన్న కొందరు మహిళలతో ప్రజ్వల్ మాట్లాడి వారిని పంపించవేశారని, అప్పుడు తాను ఒక్కదాన్నే మిగిలానని బాధితురాలు చెప్పారు. ఆ తర్వాత ఎంపి తనను గదిలోకి పిలిచారని, తాను వెళ్లానని ఆమె చెప్పారు. తన చేతిని పట్టుకుని లోపలకు లాగేసిన ప్రజ్వల్ తలుపు గడియ పెట్టేశారని ఆమె చెప్పారు. ఏమీ కాదని చెబుతూ తనను మంచంపైన కూర్చోపెట్టారని, నీ భర్త మాటలు తగ్గించుకోవాలని, లేకపోతే తీవ్ర పర్యవసనాలు ఉంటాయని ప్రజ్వల్ తనను బెదిరించారని ఆమె తెలిపారు.నీ భర్త రాజకీయంగా ఎదగాలంటే తన మాటను వినాలని ప్రజ్వల్ చెప్పారని బాధితురాలు ఆరోపించారు.

ఆ తర్వాత తనను మంచంపైన నగ్నంగా పడుకోవాలని ఎంపి చెప్పారని, తాను అందకు నిరాకరించి గట్టిగా రుస్తానని చెప్పానని ఆమె చెప్పారు. తన వద్ద తుపాకీ ఉందని, నిన్ను, నీ భర్తను అంతు చూస్తానని ఆయన బెదిరించారని ఆమె ఆరోపించారు. అనంతరం ప్రజ్వల్ మొబైల్ ఫోన్ తీసి తనపై అత్యారాం జరిపారని ఆమె ఆరోపించారు. తనపైన అత్యాచారం జరిపి, లైంగికంగా దాడి చేసి దాన్నంతా మొబైల్ ఫోన్‌లో రికార్డు చేశారని ఆమె ఆరోపించారు. ఈ విషయాన్ని బయటకు చెబితే వీడియోను లీక్ చేస్తానని బెదిరించారని, తాను అడిగినప్పుడు అక్కడకు రావాలని ఆదేశించారని ఆమె చెప్పారు. ఆ తర్వాత తరచు తనకు వీడియో కాల్ చేసి నగ్నంగా ఉండాలని చెప్పేవారని, అనేక సార్లు తనపై అత్యాచారినిక పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. అతని పట్ల భయంతో తాను ఈ విషయాలు ఎవరికీ చెప్పలేదని, కాని హసన్ లైంగిక వేధింపుల కుంభకోణం బయటపడి కర్నాటక ప్రభుత్వం దర్యాప్తు చేసేందుకు సిట్‌ను ఏర్పాటు చేయడంతో తాను ధైర్యం చేసి బయటకు వచ్చానని బాధితురాలు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై పోలీసుల కీలక నిర్ణయం
## .. ప్రభాకర్‌రావు అరెస్టుకు కోర్టులో పిటిషన్



హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ క్రమంలో పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు అరెస్టు కోసం ఐపీసీ 73 కింద వారెంట్ జారీ చేయాలని పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నోటీసులో ప్రభాకర్ రావు నాన్ బెయిలబుల్ సెక్షన్‌లో ప్రధాన అనుమానితుడని కోర్టుకు పోలీసులు తెలిపారు. అతను అరెస్టును తప్పించుకునే ఉద్దేశంతోనే విదేశాలకు వెళ్లిపోయాడని పోలీసులు కోర్టుకు వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు అరెస్ట్ తప్పని సరిగా మారిందని పోలీసులు కోర్టుకు పిటిషన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు సోమవారానికి విచారణ వాయిదా వేసింది. 73 వారెంట్‌కు కోర్టు అనుమతిచ్చిన వెంటనే ప్రభాకర్ రావుకు ప్రభుత్వ అనుమతితో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చి పాస్ పోర్ట్ స్టాంపింగ్ ద్వారా అతను ఉన్న దేశంలోని పోలీసులకు అరెస్ట్ వారెంట్ సమాచారం ఇచ్చి అతనిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తీసుకరావాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే జరిగితే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో పార్ట్-2 మొదలవుతుందని పోలీసులు వర్గాలు చెబుతుండటం ఆసక్తికరం.

# బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్
## .. ఎమ్మెల్సీ దండే విఠల్ ఎన్నిక చెల్లదు
### తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు




హైదరాబాద్ మే 3 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పెద్ద సంఖ్యలో నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవడంతో డీలా పడ్డ బీఆర్ఎస్‌ను మరింత నిరుత్సాహ పరిణామం ఎదురైంది. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ దండే విఠల్ ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అతడి ఎన్నిక చెల్లదని స్పష్టం చేసింది. కాంగ్రెస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు నేడు (శుక్రవారం) తీర్పు వెలువరించింది.కాగా ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. . ఈ క్రమంలోనే దండె విఠల్‌కు రూ.50,000ల జరిమానా విధించింది. బీఆర్ఎస్ అధికారిక అభ్యర్థిగా దండే విఠల్ నామినేషన్ వేశారు. దీంతో టికెట్ ఆశించి భంగపడ్డ బీఆర్ఎస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. దీంతో రాజేశ్వర్ రెడ్డిని పోటీ నుంచి తప్పించడమే లక్ష్యంగా విఠల్ సంతకం ఫోర్జరీ చేశారు. రాజేశ్వర్ రెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్టు ఫోర్జరీ సంతకాలతో రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు ఇచ్చింది. దీంతో రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణకు గురైంది. విషయాన్ని ఆలస్యంగా గ్రహించిన రాజేశ్వర్ కోర్టును ఆశ్రయించారు. తాను నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదని, నా సంతకాన్ని ఫోర్జరీ చేశారని కోర్టుకు తెలిపారు. దండే విఠల్ ఎన్నికను రద్దు చేయాలని కోరారు.

# కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం
## బాంబ్ పేల్చిన బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్, మే 3 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు.

రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు.

# సంపాదకీయం

## అపహాస్యమవుతున్న మోడీ గ్యారంటీలు

సాధారణంగా కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వం నుండి లబ్ధి పొంది తాము సంపాదించిన లాభాలను, సంపదను తిరిగి బ్యాంకులలో దాచుకుంటారనీ, ఆ సొమ్ము నుండి అవసరం ఉన్న సాధారణ ప్రజలకు రుణాలు అందిస్తారనీ ప్రజలంతా భావిస్తారు. కానీ దీనికి పూర్తి భిన్నంగా కార్పొరేట్ కంపెనీలే బ్యాంకుల నుండి పెద్ద ఎత్తున రుణాలు తీసుకొంటున్నాయి. వాటిని తిరిగి చెల్లించకుండా ఎగ్గొడుతున్నాయి. కొన్ని కంపెనీలు, వ్యాపారవేత్తలు దివాలా తీసినట్లుగా ప్రకటించి అసలు, వడ్డీలు కట్టకుండా విదేశాలకు పారిపోయారు. వీరిలో 99 శాతం గుజరాతీ వ్యాపారులే ఉన్నారు. ఈ ప్రజాధనం బ్యాంకుల నుండి లూటీ చేసిన వారిని ఎక్కడ దాక్కున్నా అరెస్టు చేసి పట్టి తెస్తామని, వారి నుండి అణాపైసలతో సహా రాబడతామని, వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని, బహిరంగ వేలం వేస్తామని మోడీ నమ్మకంగా వాగ్దానం చేశారు. కానీ గత పదేళ్ళలో జరిగిందేమిటో ప్రజలకు తెలుసు. ఇలా బ్యాంకులను మోసగించి దోచుకున్న సొమ్మును ఎగవేసిన వారి రుణాలను, వడ్డీలను రిజర్వు బ్యాంకుపై మోడీ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి మాఫీ చేస్తున్నాయి.గత పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు చెందిన రూ. 30 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసి చరిత్ర సృష్టించింది.ఈ రూ. 30 లక్షల కోట్లు ప్రజల సొమ్ముకాదా? పైగా ఈ ప్రబుద్ధులకే తిరిగి రుణాలు ఇవ్వాలని బ్యాంకులపై ప్రభుత్వం వత్తిడి చేస్తున్నది. అందుకే రిజర్వు బ్యాంక్ గవర్నర్లు కొందరు కేంద్ర ప్రభుత్వంతో రాజీపడలేక రాజీనామాలు చేశారు. అంతేకాదు, కొన్ని కార్పొరేట్ సంస్థలకు గత పదేళ్ళలో రూ. 55 లక్షల కోట్ల పన్నుల రాయితీలను కూడా ప్రభుత్వం ప్రకటించింది. పైగా 2024 -2025 బడ్జెట్ లో కార్పొరేట్ కంపెనీలపై పన్నును 33 శాతం నుండి 25 శాతానికి తగ్గించింది. ఇటువంటి మోడీ ప్రభుత్వం ఆర్థిక విధానాలను కొందరు కుహనా మేధావులు సమర్థించటం శోచనీయం. కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను ప్రభుత్వం దోచిపెడితే పర్వాలేదు. ప్రైవేటు వ్యాపార రంగాన్ని, కార్పొరేటు రంగాన్ని ప్రోత్సహించవలసిందేనని కొందరు ఆర్థిక నిపుణులు లేదా ప్రభుత్వ సలహాదారులు సమర్థిస్తారు. కానీ పేదలకు సంక్షేమ కార్యక్రమాలు చేయడం, పేదలకు, వితంతువులకు, వికలాంగులకు మొదలైన వారికి పెన్షన్లు ఇవ్వడం, రైతులకు రుణాలు మాఫీ చేయటం, రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వటం మాత్రం ప్రజాధనం వృథా చేయటంగా వారు గగ్గోలు పెడతారు.

2014 బిజెపి ఎన్నికల ప్రణాళికలో దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికడతామని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మరీ ముఖ్యంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గిస్తామనీ, పేద కుటుంబాలకు ఉచితం గా గ్యాస్ సిలిండర్ అందిస్తామని అనేక గ్యారంటీ హామీలు ఇచ్చారు. కాని గత పదేళ్ళలో అన్ని నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉదా? గ్యాస్ సిలిండర్ ధర 2014లో రూ. 410 నుండి రూ. 906కు పెరిగింది. నిజానికి సిలిండర్ ధర రూ. 1200 చేరుకుని ఎన్నికల సమయం కనుక తాత్కాలికంగా కొంత తగ్గించారు. ఎన్నికల తరువాత వడ్డీతో సహా మరోసారి ధరా ఘాతం తప్పదు. డీజిల్ ధర 2014 లో లీటర్‌కు రూ. 62 నుండి 2024లో రూ. 93 లకు పెరిగింది. అలాగే పెట్రోల్ ధర లీటర్‌కు రూ. 72 నుండి రూ. 106 లకు పెరిగాయి. వంట నూనె ధర కిలో రూ. 80 నుండి రూ. 160లకు, గోధుమపిండి ధర కిలో రూ. 35 నుండి రూ. 60లకు, కంది పప్పు ధర కిలో రూ. 75 నుండి రూ. 150లకు పెరిగాయి.

ఇవే కాదు హొటళ్లలో రూముల కిరాయిలు, బస్ ఛార్జీలు, కూరగాయల ధరలు, మాంసం, చేపలు, సిమెం ట్, ఇనుము, స్కూల్ ఫీజులు, ఆసుపత్రి బిల్లులు ఇలా ప్రతిదీ అద్దూఅదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం ధరలను అదుపు చేయలేక చతికిలపడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్లనే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయని మోడీ ప్రభుత్వం చెబుతుంది. నిజానికి అంతర్జాతీయ మార్కెట్‌లో 2014లో 110 డాలర్లు ఉన్న ఒక బ్యారెల్ క్రూడాయిల్ ధర 2023 నాటికి 76 డాలర్లకు పడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆయిల్ బాండ్స్ పై తిరిగి చెల్లింపుల వల్ల కూడా ఈ ధరలు పెరుగుతున్నాయని మరో అబద్ధం గట్టిగా చెబుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పుడు కూడా మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదు. దీనికి ప్రభుత్వం నుండి సమాధానం లేదు. ఉక్రెయిన్, రష్యా యుద్ధ సమయంలో రష్యా నండి యూరపు, గల్ఫ్ దేశాల కంటే తక్కువ ధరకే క్రూడాయిల్ భారత్ దిగుమతి చేసుకుంది. ఇండి యా రూపీ కన్వర్షన్ కూడా రష్యా అంగీకరించింది. అయినా మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదు. మోడీ ప్రభుత్వ హయాంలో పెట్రోల్‌పై పన్ను లీటర్‌కు రెండు రెట్లు అంటే 9.48 శాతం నుండి 19.98 శాతానికి, డీజిల్ పై పన్ను లీటర్‌కు ఐదు రెట్లు అంటే 3.56 శాతం నుండి 15.58 శాతానికి పెరిగాయి. అలాగే ఒక ఎల్‌పిజి సిలిండర్‌పై సబ్సిడీ రూ. 500 తగ్గిపోయింది. అలాగే ఉప్పు, పప్పు, బియ్యం, గోధుమలు, వంట నూనెలతో సహా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. షుగర్, బిపి మొదలైన నిత్యం వాడే మందుగోలీల ధరలు కూడా భారీగా పెరిగాయి. ఇతర సరకులపై కనీసం 12 % నుండి 18 % వరకూ జిఎస్‌టి విధించారు.కాగా, సంపన్నులు వాడే కార్ల లాంటి విలాస వస్తువులపై మాత్రం కేవలం 4% జిఎస్‌టి విధిస్తున్నారు. ఇదెక్కడి న్యాయమో మోడీనే చెప్పాలి. అత్యంత ఖరీదైన డైమండ్స్‌పై కేవలం 1.5% జిఎస్‌టి మాత్రమే విధిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగడంతో రవాణా ఛార్జీలు విపరీతంగా పెరగటంతో దాని ప్రభావం అన్ని సరుకుల ధరల పెరుగుదలపై పడింది. పైగా సరుకుల ఉత్పత్తి కంపెనీలపైనే కాక కొనుగోలు చేసే వినియోగదారులపై కూడా ఈ ప్రభుత్వం జిఎస్‌టి భారం మోపింది.పెట్రోల్‌పై పన్నులు పెంచడం ద్వారా మోడీ ప్రభుత్వం రూ. 26.74 లక్షల కోట్ల అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంది. అన్ని రకాల సరుకులపై జిఎస్‌టి విధింపు ద్వారా మోడీ ప్రభుత్వం అదనంగా రూ. 31.25 లక్షల కోట్ల ఆదాయం పొందింది. అంటే ఈ రెండు రకాల పన్నుల ద్వారా మొత్తం మోడీ ప్రభుత్వానికి వచ్చిన అదనపు ఆదాయం 58 లక్షల కోట్లు.

కరోనా సమయంలో రెండు డోసుల వ్యాక్సిన్ ప్రజలకు ఉచితంగా వేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు కేవలం రూ. 36,500 కోట్ల రూపాయలు మాత్రమే. కరోనా వ్యాక్సిన్ ప్రజలందరికీ ఉచితంగా వేయలేదు.కొన్ని చోట్ల సింగిల్ డోస్ మాత్రమే ఉచితంగా వేశారు. కేవలం రూ. 150 లకే తయారైన వ్యాక్సిన్‌ను రూ. 600 నుండి రూ. 700 లకు ధరను పెంచి వ్యాక్సిన్ అమ్ముకోవడానికి సిరం ఇన్‌స్టిట్యూట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. వ్యాక్సిన్ అమ్మకాల ద్వారా వేల కోట్లు లాభాలు ఆర్జించిన ఈ సంస్థ యజమాని ప్రపంచంలో అత్యంత ఎక్కువ సంపద కలిగిన కుబేరులలో ప్రముఖుడయ్యాడు. అందుకు ప్రతిఫలంగా బిజెపికి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో ఆ కంపెనీ రూ. వేయి కోట్లు సమర్పించుకుంది. కోవిడ్ సమయంలో మన దేశ వైద్య, ఆరోగ్య శాఖ ఎంత బలహీనంగా ఉందో ప్రపంచానికి తెలిసి వచ్చింది. కోవిడ్ రోగుల సంఖ్య కు సరిపడిన ఆసుపత్రులు, మందులు, బెడ్స్, ఆక్సిజెన్, విద్యుత్,

# బ్రిటిషర్లకు సింహస్వప్నమైన టిప్పు

భారత దేశ స్వాతంత్ర్య చరిత్ర ఎందరో అమరుల త్యాగాలతో నిండి ఉంది. దేశ రక్షణకోసం అసంఖ్యాకమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగంచేశారు. అందులో టిపూ సుల్తాన్ అమరత్వం అపూర్వం, అనుపమానం. 1750 నవంబర్ పదవ తేదీన కర్నాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా, దేవనహల్లి లో ఫాతిమా ఫఖ్రున్నీసా, హైదర్ అలీలకు టిపూ జన్మించాడు. టిపూను అన్నిరంగాల్లో నిష్ణాతుణ్ణి చేయాలని కలలుగన్నతండ్రి హైదరలీ చిన్నతనం నుంచే మంచి విద్యాబుద్ధులు చెప్పించాడు. తన స్వీయ పర్యవేక్షణలో యుద్ధ కళల్లోని మెళకువలు నేర్పించాడు. తండ్రి కనుసన్నలలో యుద్ధ కళలో అసాధారణ ప్రావీణ్యతను సాధించిన టిపూ, నాటి ప్రముఖ యోధులందరిలో అగ్రగామిగా గుర్తింపు పొంది, పిన్న వయసులోనే ప్రతిభను చాటాడు. ఆంగ్ల మూకల కబంద హస్తాల నుండి దేశాన్ని రక్షించడానికి ఆయన సాగించిన పోరాటం అజరామరం. పిన్న వయసులోనే టిపూ చూపిన తెగువ, ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఊహకందనివి. మంచీ చెడుల విశ్లేషణ టిపూకు చిన్నతనం నుండే అలవడింది. సునిశిత పరిశీలనద్వారా సాధించిన అపూర్వ మేధా పరిజ్ఞానం సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక , రాజకీయ పరిణామాలపట్ల ఆయనకున్న సాధికారత ఫ్రెంచ్ , ఆంగ్లేయాధికారుల్ని సైతం ఆశ్చర్య చకితుల్ని చేసింది. జాతీయ , అంతర్జాతీయ విషయాలపై టిపూ వ్యక్త పరిచిన అభిప్రాయాలను, దౌత్య వ్యూహాలను ఆయన శత్రువు డోవ్ టన్ ( %ఋూఎజుూచీ% )లాంటి బ్రిటిష్ అధికారి సైతం ప్రశంసించకుండా ఉండలేక పొయ్యాడు. పదిహేనేళ్ళ పిన్నప్రాయంలోనే టిపూ రాజ్యపాలనా వ్యవహారాల్లో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ యుద్ధాల్లో పాల్గొన్నాడు. మొదట బ్రిటిషర్ల కూటమినుండి నిజాంను దూరంచేయడానికి సాగిన ప్రయత్నాల్లో భాగంగా ఎంతో పరిణితితో, నేర్పుతో, దౌత్య కార్యాన్ని నడిపినప్పుడు ఆయన వయసు కేవలం పదిహేడేళ్ళు. టిపూ ప్రదర్శించిన రాజనీతికి ముగ్ధుడైన నిజాం టిపూను ఫతే అలీఖాన్ అన్న బిరుదుతో సత్కరించాడు. టిపూ తండ్రి హైదర్ 1782 లో శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ నవంబర్ 6 న రణరంగంలోనే తుది శ్వాస వదిలాడు. తండ్రికన్ను మూసిన వార్త తెలియగానే టిపూ హుటాహుటిన శ్రీరంగపట్నం చేరుకున్నాడు. అప్పటికి ఆయన వయసు 31 సంవత్సరాలు. చిన్న వయసులోనే వీరాధి వీరుడిగా , ప్రజాసంక్షేమమే ఊపిరిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన టిపూ సుల్తాన్ మైసూరుకు రాజయ్యాడు. ప్రజా సంక్షేమంలోనే రాజ్యసంక్షేమం, రాజుసంక్షేమం దాగుందందని బలంగా నమ్మే టిపూ



రాజ్యాభిషేకం రో జునే, 'ప్రజల్ని విస్మరించి , ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పనిచేస్తే నేను నాజీవితాన్ని, నాసంతానాన్ని, చివరికి నాస్వర్గాన్నికూడా కోల్పోవచ్చు. ప్రజలసంక్షేమం , వారి సంతోషంలోనే నా సంతోషం. సంక్షేమం ఇమిడిఉంది. నాకిష్టమైనదాన్ని కాకుండా. నాప్రజలకు ప్రయోజనకరమైనదాన్నే నేను నాఇష్టంగా, అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే రాజ్యాధికారం ప్రజలకు సేవ చేయడానికేగాని , స్వీయలాభం పొందడానికి కాదు.' అని విస్పష్టంగా ప్రకటించాడు. ప్రజల జీవితాలను సుఖమయం చేయడానికి టిపూ వినూత్న విధానాలను అవలంబించాడు. స్వదేశీ విజ్ఞానాన్ని విదేశీ పరిజ్ఞానంతో మేళవించి ప్రజోపయోగానికి వినియోగించిన ప్రప్రథమ స్వదేశీ పాలకుడిగా ఖ్యాతి గడించాడు. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహాన్నందించాడు. వివిధరకాల చేతివృత్తులను అభివృద్ధి పరిచాడు. సహకార వ్యవస్థను పటిష్ట పరిచాడు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి, ఎగుమతులను చేపట్టాడు. వర్తక , వాణిజ్య రంగాల్లో ప్రభుత్వపాత్రను విస్తరించేందుకు టిపూ ఆనాడే ప్రభుత్వ వ్యాపార సంస్థను (%ర్ఘవ్ తీుఎఱఅస్త్ర ఎశీతీజూశీతీ్ఘఱశీఅ%) ను ఏర్పాటు చేశాడు. టిపూ సుల్తాన్ వ్యవసాయ రంగాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాడు. నీటిపారుదల రంగంపై ప్రత్యేకశ్రద్ధ కనబరిచాడు. పంట సిరులు అందించే రైతన్నకు టిపు సుల్తాన్ భూమిపై హక్కును కల్పించాడు. జాగీర్దారీ వ్యవస్థకు చరమగీతం పాడాడు. బీడుభూములను మాగా ణులుగా మార్చే రైతన్నలు మూడేళ్ళ వరకూ ఎలాంటి పన్నూ కట్టనవసరం లేదని ప్రకటించాడు. వ్యవసాయ రంగానికి సంబంధించిన అన్ని అవసరాలకు ప్రభుత్వం తరఫున రుణ సౌకర్యం కల్పించాడు. టిపూ జనరంజక పాలనలో ప్రజలు సుఖ శాంతులతో జీవించారని, భారత దేశంలోని ఇతర అన్ని ప్రాంతాలకంటే టిపూ రాజ్యంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారని, పంటలు పుష్కలంగా పండాయని ప్రఖ్యాత చరిత్రకారుడు జేమ్స్ మిల్ తన %ఎ×ుూ౯ ాఖీ దీ=ఝ×ూఎ ×చీణ×ూ% గ్రంథంలో పేర్కొన్నాడు. టిపూ అన్ని మతాలను సమానంగా , గౌరవభావంతో చూసేవాడు. ఈస్టిండియా పాలకులతో పోరాడుతున్నా క్రైస్తవ మతాచార్యులను అమితంగా గౌరవించేవాడు. మసీదు - మందిరాలమధ్య ఎలాంటి తారతమ్యం చూపలేదు. మైసూరు రాజ్యంలోని అనేక ఆలయాలకు ప్రతి ఏడాది గ్రాంటులను , ప్రత్యేక నిధులను మంజూరు చేశాడు. ఈమేరకు టిప్పుసుల్తాన్ 156 ఫర్మానాలను జారీచేశాడు. సైన్యం విషయంలో కూడా టిప్పు ఆదర్శాన్ని నెలకొల్పాడు. ఆయన సైన్యంలోని 19 మంది సేనాపతుల్లో 10 మంది ,13 మంది మంత్రులలో ఏడుగురు హిందువులేనని ప్రఖ్యాత చరిత్రకారుడు బి. ఎన్ . పాండే తనగ్రంథంలో పేర్కొన్నారు. పరమత సహనానికి మారుపేరుగా నిలిచిన టిప్పు సుల్తాన్ అసమాన ధైర్య సాహసాలతో తండ్రికి తగ్గ తనయుడిగా, పిన్నవయసులోనే అనేక విజయాలు సాధించాడు. మలబారు ప్రాంతంలో ప్రారంభమైన ఆ యుద్దవీరుని జీవితం అటు ఈస్టిండియా కంపెనీతో, ఇటు స్వదేశీ పాలకులైన నిజాం, మరాఠాలతో పోరులోనే గడిచింది. చివరిశ్వాస వరకూ బ్రిటిష్ ముష్కర మూకలను భారతదేశం నుండి తరిమికొట్టడానికి అవిశ్రాంతంగా పోరాడిన ఏకైక స్వదేశీ పాలకుడిగా ఖ్యాతి గడించిన టిప్పు చివరికి ,1799 మే నాల్గవ తేదీన రణ భూమిలోనే తుది శ్వాస వదిలాడు. బ్రిటిష్ అధికారి జనరల్ హ్యారీ టిపూసుల్తాన్ శవాన్ని స్వయంగా పరిశిలించి, మరణించాడని నిర్ధిరించుకున్న తరువాత మాత్రమే 'ఈరోజునుండి భారతదేశం మాది' అని ప్రకటించే సాహసం చేయగలిగాడంటే, ఈ మైసూరు పులి ఆంగ్లేయులకు ఎంత సింహ స్వప్నంగా మారాడో అర్థం చేసుకోవచ్చు. మానవజాతి ఉన్నంత వరకూ టిప్పు అమరత్వం అజరామరంగా నిలిచి ఉంటుంది.



యండి . ఉస్మాన్ ఖాన్

# సర్వోత్తమం దానం




భారతీయ సనాతన సంస్కృతి సాంప్రదాయ ధర్మాలలో దానానికి చాలా గొప్పతనం ఉంది. తపస్సు, జపము, ఇతర అనుష్టానాలు చేయడం వల్ల వచ్చే ఫలితం ఒక్క ఈ దానం చేయడం వల్ల వస్తుందని పెద్దల ఉవాచ. అంతటి సత్కర్మల కన్నా దానము యొక్క విశిష్టతను మన శాస్త్రాలలో వర్ణించ బడింది. ఇంకా దానధర్మములే మోక్ష సాధనాలని ఉపనిషత్తులు ఉపదేశిస్తున్నాయి. ఉపనిషత్తుల ప్రకారము, దానము చేయుట వలన మనిషిలో ఉండే లోభత్వమనే దుర్గుణము నశించి పోతుంది. కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరయుగంలో దానం, కలియుగంలో ధ్యానం యుగధర్మాలుగా పేర్కొన్నారు. అయితే దానం అన్ని కాలాల్లోనూ ఉత్తమమేననేది స్పష్టం.శిబి, బలి చక్రవతులు ఈ లోకంలో నిత్య స్మరణకు పాత్రులైనారు. కర్ణుడు అధర్మ పక్షపాతిగా ఉన్నా, తన శరీరంలో అంతర్భాంగా ఉన్న సహజ కవచ కుండలాలను ఇస్తే చావు తప్పదని తెలిసి, ఇంద్రుడు కోరిదే తడవుగా అర్పించిన కర్ణుడు దానకర్ణుడుగా ప్రసిద్ధుడైనాడు. శిబి చక్రవర్తి పావురం రూపంలో వచ్చిన వారు మానవమాత్రులు కాదని గ్రహించి, పరీక్షార్థుడు అయి, తన శరీరాన్ని కోసి దానం ఇచ్చిన ఉత్తముడు శిబి చక్రవర్తి.వచ్చింది మహా విష్ణువు అని తెలిసీ మూడడుగుల నేల దానం ఇవ్వడంవల్ల నాశనమవుతావని గురువు శుక్రాచార్యుడు చెప్పినా వినని సత్యసంధుడు బలిచక్రవర్తి దానగుణం సర్వకాలాలకూ ఆదర్శం. భూమికి పర్వతాలు, సముద్రాలు భారం కాదు. దానగుణం లేనివారే భారమవు తున్నారు అని పేర్కొన్నాడు శ్రీనాథుడు.దానమనేవి అవి నిత్యకర్మ కావచ్చు, లేదా నైమిత్తిక దానమో, కామ్యక దానమో, విమల దానమో అయిన కర్మ కార్యాలు కావచ్చు. అంటే ఆకలి గొన్నవారికి ఆహారమును ఇవ్వడాన్ని అన్నదానము అంటారు. అలాకాకుండా ప్రతిరోజూ చేసే అన్నదానాన్ని నిత్యాన్న దానము అంటారు. ఈ నిత్యాన్న దానాన్ని అనేక దేవస్థానాలలోను, ధార్మిక సంస్థలలోనూ చూస్తూనే ఉంటాము. ఇలాంటి అన్నదానాలకు తమ వంతు సహాయాన్ని తప్పకుండా అందించాలి. అలాగే ఇలాంటి అన్నదానాలకు తయారు చేయించే పదార్థాలను తయారు చేయించేవారు, తయారు చేసేవారు కూడా ఆ పదార్థాలను భగవంతుడికి సమర్పించే పవిత్ర నైవేద్యాలు అనే పరమ పవిత్రమైన భక్తి భావనతో అంతే పవిత్రంగా తయారు చేస్తే పుణ్యం లభిస్తుంది. దానం అనే పవిత్ర కార్యాన్ని మొక్కుబడిగా చేయడం కూడా పాపమే. నైమిత్తిక దానమంటే ప్రత్యేక దినాలలో చేసే దానాలు. గ్రహణాలు, సంక్రమణాల వంటి రోజుల్లో చేసేవి. చాలా మంది తమ పుట్టినరోజు నాడో, పెళ్ళిరోజు నాడో, ఇతర ప్రత్యేకమైన దినాలలోనో చేస్తుంటారు. ఉగ్రరథ, భీమరథ శాంతులలో భాగంగా కూడా ఈ దానాలు చేస్తారు. ఎవరైనా మరణిస్తే, వారి కర్మలు అయ్యాక, పదవ రోజున దశ దానాలు చేస్తారు. ఇవన్నీ నైమిత్తికమైన దానాలు అనబడతాయి. కామ్యక దానాలంటే, ఏదైనా తమ కోరిక తీరడం కోసమో, లేక తనవారి, ఊరి వారందరి క్షేమం కోసమో చేసే పూజలు లేదా యజ్ఞ యాగాదులలో భాగముగా చేసే దానాలనే కామ్యక దానాలంటారు. అందులో బంగారము, వెండి గోవులను దానంగా ఇస్తారు. నాలుగోది, యతులు, గురువులకు, సన్యాసులకు ఇచ్చే దానములు విమల దానములు. దాతకు యే కోరికా, అవసరమూ ఉండవచ్చు, ఉండక పోనూవచ్చు. వీటిని భయంతో కాకుండా కేవలము భక్తితోనో, దైవ చింతతోనో చెయ్యాలి. ఈ దానాలు అన్నీ కూడా, మూడో కంటికి తెలియకుండా, తమ గొప్పకోసమో, ఇతరుల మెప్పు కోసమో కాకుండా చేసినపుడే, ఫలితాలు సఫలవంతము అవుతాయి. ఈ మధ్య మనం ఎక్కువగా చూస్తున్నవి రెండు రకాలు... ప్రతిష్టాత్మక దానాలు, ప్రేరక దానాలు. ఎదుటి వారు ఎంత ఇచ్చారు అని తెలుసుకొని, తన పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు పెంచు కోవడం, తద్వారా ప్రచారం కోసం వారు ఇచ్చిన దానికంటే తాను ఎక్కువ దానం చేయడాన్నే ప్రతిష్టాత్మక దానాలు అంటారు. నేను దానం చేస్తున్నాను, నేను చేసే ఈ దానాన్ని పదిమందికి తెలిసే విధంగా బోర్డులు పెట్టించండి. ప్రచారం చేయండి. అది చూసి ఇతరులు కూడా దానం చేస్తారు అని అంటూ దానం చేసేవారి దానాన్ని ప్రేరక దానాలు అంటారు. నిజానికి దాన ధర్మాలు ఆచరించడానికి పూర్వం కొన్ని నియమాలు, కట్టుబాట్లూ ఏర్పరచారు. దానము చేసే దాత, తనకు ఏ విధమైన నివారింపలేని రోగాలు లేనప్పుడు, పాప సంచితుడు కానపుడు, పాతకాలు చుట్టుకొని లేనపుడు, తాను అనేక పుణ్యాలు చేసి, సద్గుణ సంపన్నుడై ఉన్నపుడు, ధనాన్ని నీతి, న్యాయ, ధర్మ మార్గములలో సంపాదించి నప్పుడు మాత్రమే దానము చేయుటకు అర్హుడు. దానము మీద శ్రద్ధ, భక్తి కలిగి ఉండటము, దానమనేది పుణ్య కార్యము అనే ఉద్దేశము కలిగి ఉండి దానం చేయుట ముఖ్యము. అంతే కాదు, గ్రహీత కూడా ఆ దానమును స్వీకరించుటకు అర్హుడై ఉండాలి. గ్రహీత చెడు అలవాట్లు, చెడు శీలము కలిగి ఉండరాదు. అయితే తాము ఇచ్చే వస్తువులు, పదార్థములు ఉపయోగ యోగ్యములుగా ఉండాలి. పాచిపోయిన, నిరుపయోగ వస్తువులు, పాడైపోయిన పదార్థాలు, పాలివ్వక వట్టిపోయిన ఆవులు, ఇతర లోహములను కలిపిన మిశ్రమ బంగారము వంటివి దానంగా ఇవ్వరాదు.తనకు చెందని వస్తువులు పదార్థములను ఎన్నటికీ దానము చేయరాదు, తాము స్వీకరించేవి అటువంటివే అని తెలిస్తే, తీసుకొనే వారు కూడా వాటిని తీసుకోరాదు. ఇవి రెండూ పాపమే. దాత, గ్రహీత కూడా, అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన ధనమును దానములో విసర్జించాలి. అట్టి వాటిని ఇవ్వరాదు, తీసుకొనరాదు. అలాచేస్తే జీవితంలో విపరీత పరిణామాలు కలుగుతాయి. ఒక గృహస్తు, తన శక్తికి మించిన దానాలు ఎన్నటికీ చేయరాదు. గురువులు పుణ్యము వస్తుందని చెప్పారు కదా అని అప్పులు చేసి దానములు ఇవ్వరాదు. తాను ఇచ్చే దానము వలన తన కుటుంబ సభ్యులు కష్టాలను, నష్టాలను అనుభవించరాదు. సాధారణంగా, గృహస్తులు తమ ఆదాయములో కనీసము పది శాతము వరకూ దానంగా ఇవ్వవచ్చు. అంటే కనీసము పదిశాతం మాత్రమే అనికాదు. తమ స్తోమతను బట్టి కూడా దానం చెయ్యవచ్చు. ఎదుటి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దానం చేయాలి. ఇతరుల నుండీ అరువు తెచ్చుకున్నవీ, ఇతరులు తమవద్ద రక్షణకోసము ఉంచినవీ దానాలు ఇవ్వరాదు. ఇక గ్రహీతలు కూడా, స్వధర్మానికి సంబంధించని వాటిని దానాలుగా స్వీకరించరాదు. దానం ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వక పోవడం, ఒకసారి దానము ఇచ్చిన తరువాత దాని గురించి ప్రశ్నించడం లేదా తిరిగి వెనుకకు తీసుకోవడం వల్ల పాపానికి లోనౌతారు. దానము ఇస్తానని మాట ఇచ్చిఉంటే, ఆమాట తిరిగి తీసుకోరాదు. తప్పకుండా దానము ఇచ్చే తీరవలెను. సాకులు చెప్పి తిప్పుకొని తిరగడం కూడా పాపమే. దానములు అన్నిటిలోకి గోదానము, సువర్ణ దానము, తులాపురుష దానములు గొప్పవిగా చెపుతారు. కానీ వాటికన్నా జ్ఞానదానము, విద్యాదానము, ధర్మమునకు సంబంధించిన విషయ దానము చేయండం అతిగొప్పవని శాస్త్రాలు చెబుతున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ధైర్యమనే ఉష్ణబంధక కవచాన్ని ధరించిన అగ్నిమాపక యోధులు..!

తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ధైర్యమనే ఉష్ణబంధక కవచం తొడుక్కొని మంటలను ఆర్పుతూ ప్రజలనే కాకుండా వారి ఆస్తిపాస్తులను కూడా కాపాడే మహత్తర విధులను నిర్వహించే అగ్నిమాపకదళ సైనికులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయాలనే సంకల్పంతో జె జె ఎడ్మండ్‌సన్ స్థాపించిన 'అంతర్జాతీయ అగ్నిమాపకదళ దినోత్సవాన్ని' ప్రతి ఏటా 04 మే రోజున ప్రపంచదేశాలు నిర్వహిస్తున్నాయి. 04 జనవరి 1999న ఆస్ట్రేలియాలోని విక్టోరియా అడవుల్లో మంటలను ఆర్పే క్రమంలో ఐదుగురు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోవడంతో వారి అద్వితీయ సేవలకు గుర్తుగా 04 మే రోజున ఈ దినోత్సవం పాటిస్తున్నారు.

సేయింట్ ఫ్లోరియన్స్ స్మారక దినం: ప్రపంచ తొలి రోమన్ బటాలియన్ అగ్నిమాపకదళ కమాండర్‌గా సేవలు అందించిన సేయింట్ ఫ్లోరియన్ స్మారకార్థం ఈ రోజున 'సేయింట్ ఫ్లోరియన్స్ డే'గా కూడా పాటించబడుతున్నది. పట్టణ, గ్రామ, పర్యావరణ, రక్షణరంగ, పారిశ్రామిక, ఏవియేషన్, మోటార్ స్పోర్ట్స్ రంగాల్లో అగ్నిమాపకదళం ఎల్లవేళల సిద్ధంగా ఉంటూ ఎనలేని మానవీయ సేవలను చేస్తూ మానవాళి మనసులు దోచుకుంటున్నారు. మంటలను ఏకైక శత్రువులుగా భావించి ఆవాసాలు, అడవులు, పరిశ్రమలు, కార్యాలయాలు, సంస్థలను మంటల నుంచి కాపాడటవమే లక్ష్యంగా నిస్వార్థ సేవలను అందించే అగ్నిమాపక దళానికి మనందరం రుణపడి ఉండాలి.

అవసరం సుశిక్షిత అగ్నిమాపక దళం: మంటల్ని ఆర్పే మహాయజ్ఞంలో గాయపడిన క్షతగాత్రులకు సంఘీభావాన్ని తెలపడం, అమరుల వీరులకు నివాళులు అర్పించడం మన కనీస కర్తవ్యం. దేశ మానవ వనరులను, ఆస్తులను దగ్ధం కాకుండా కాపాడేందుకు మంటల్లోకి దూకి, మంటలతో పోరాడి, మంటలను మట్టి కరిపించి, సమాజహితానికి పాటుపడే దేశభక్తులుగా అగ్నిమాపకదళ సిబ్బంది మన ముందు ఆదర్శంగా నిలుస్తున్నారు. అగ్నికి సమయం, సందర్భం, విచక్షణ ఉండదు. సుశిక్షితులైన అగ్నిమాపకదళం మాత్రం ఎల్లవేళల సిద్ధంగా ఉంటూ, ఒక్క ఫోన్ కాల్‌తో నిమిషాల్లో అగ్ని ప్రమాద స్థలానికి కావలసిన అగ్నిమాపక పరికరాలతో చేరుతుంది. అంతర్జాతీయ అగ్నిమాపకదళ దినం రోజున సిబ్బంది, సామాన్య జనం నీలి (జల సంకేతం), ఎరుపు రంగు (మంటలకు సంకేతం) రిబ్బన్లను ధరించి అగ్నితో పోరులో అమరులకు శ్రద్ధాంజలి, కుటుంబ సభ్యులకు సంఘీభావం, క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతి ప్రదర్శించాలి. సాధారణంగా మే మాసపు తొలి ఆదివారం రోజున మద్యాహ్నం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సిబ్బంది మనశ్శాంతికి కొన్ని నిమిషాలు నిశ్శబ్దం పాటించే ఆచారం కూడా పాటించడం జరుగుతుంది.

అగ్నిమాపక దళాల కొరతలో భారతం: భారతదేశ జనాభా ఆధారంగా 8,559 అగ్నిమాపక కేంద్రాల అవసరం ఉండగా, ప్రస్తుతం 2,987 కేంద్రాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయి.సాధారణ ప్రజలకు అత్యవసర సేవలు అందించడానికి నేషనల్ ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్ 112, ఫైర్ 101, పోలీస్ 100, అంబులెన్స్ 102, ప్రకృతి విపత్తులు 108 టోల్ ఫ్రీ నెంబర్లు ప్రతి క్షణం అందుబాటులో ఉన్నాయి. అగ్నిమాపకదళంలో ప్రమాదకర పదార్థాల నిపుణులు, మంటలను ఆర్పే విభాగం, తాత్కాలిక అగ్నిమాపక సభ్యులు, స్వచ్ఛంధ కార్యకర్తలు, కార్చిచ్చు ఆర్పే విభాగం, భారీ పరికరాల నియంత్రణ చేసే విభాగం, అత్యవసర వైద్య విభాగం లాంటి పలు విభాగాల సభ్యులు ఉంటారు. దేశం, ప్రాంతం, వర్గం, మతం, కులం, భాష లాంటి భేదాలు లేకుండా అగ్నిమాపకదళం అనితరసాధ్య సేవలను అంకితభావం, త్యాగం, నిబద్ధత వంటి సూత్రాలను శ్వాసిస్తూ, మానవాళికి అనన్య సామాన్య సేవలు అందిస్తున్నారు. నేటి ఆధునిక యుగంలో అమెజాన్, ఆస్ట్రేలియా అడవుల్లో తరుచుగా సంభవించే కార్చిచ్చులు అగ్నిమాపకదళానికే కాకుండా ప్రభుత్వాలకు కూడా పెను సవాళుగా నిలుస్తూ, పర్యావరణానికి తీవ్ర విఘాతాన్ని కలిగిస్తున్నాయి. అడవుల్లో చెలరేగే కార్చిచ్చులో మానవాళి, ఆవాసాలు, ఆస్తులతో పాటు అమూల్య వణ్యప్రాణులు, హరితవనాలు, వన సంపదలను కూడా కాపాడటంలో అగ్నిమాపక యోధుల పాత్ర అనిర్యచనీయం. అగ్నిమాపకదళ సభ్యుల అద్వితీయ సేవలను మానవ సమాజం మరువకుండా, సర్వదా కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేద్దాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం

### మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్



కేతపల్లి మే 3 (వుదయం విలేకరి)భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలతోనే గెలవబోతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 6 గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఫ్రీ టికెట్ 200 యూనిట్ల లోపు వాడుకున్న విద్యుత్ వినియోగదారులకు ఫ్రీ కరెంటు 500 రూపాయలకే వంటగ్యాస్ 10 లక్షల వరకు పేదలకు ఉత్సవ వైద్యాన్ని అందించాలని ఆరోగ్యశ్రీ కార్డు పథకాన్ని అమలు చేసిందన్నారు. ఆగస్టు 15లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయబోతున్నది అన్నారు కాంగ్రెస్ పార్టీ త్వరలోనే ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యానికి పూర్తిగా అమలు చేయబోతుందని తెలిపారు బోవ నగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పథకాలతోనే లక్ష మెజార్టీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాలలో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

## ఊరుకొండ మండలం ప్రచార పంజావిసిరి దుమ్మురేపుతున్నబిజెపి పార్టీ

### డీకే అరుణ గెలుపు - అభివృద్ధికి మలుపు





ఊరుకొండ ,మే 03(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లాఊరుకొండ మండలం. మండలంలో ప్రతి గ్రామంలో ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో లో భారీ చేరికలుఊరుకొండలో లో "బీజేపీ " ప్రచార హవా . ఊరుకొండ పేట ఆంజనేయ స్వామిదేవాలయంలోప్రత్యేకపూజలతో ప్రచారం ప్రారంభం ఊరూరా.. వాడ వాడలా ప్రచార ప్రభంజనంముమ్మరంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల కదనరంగంలో బీజేపీ ప్రచార పంజాను విసిరింది. జడ్చర్ల నియోజకవర్గ ఊరుకొండ పేటలో పరమ పవిత్రదేవాలయంఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందని భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.

**ఊరువాడ జోరు**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి నేతృత్వంలో తదితర నేతలతోకలిసిప్రతిరోజుఊరువాడ అంతా ఏకమై పెద్ద ఎత్తున ప్రచారం చేయడం విశేషం. ప్రచారమా ప్రభంజనమా అనే రీతిలో జరిగిన ఇంటింటి ప్రచారం దుమ్మురేపింది. ప్రతి గ్రామాన్ని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డికలిసితిరిగారు. పార్టీశ్రేణులను ప్రచారంలోఉత్తేజపరిచారు. ఎంపీ అభ్యర్థి డీకే అరుణ గెలుపుతోఈప్రాంతంఅన్నివిధాలుగాఅభివృద్ధి చెందుతుందని గ్రామాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా తెలిపారు..

## చెన్నంపల్లి లో వ్యక్తి దారుణ హత్య



లింగాల ,మే 03(వుదయం ప్రతినిధి): లింగాల మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద మల్లాజీ 39 నీ లక్ష్మీ శంకర్ అనే వ్యక్తి గొడ్డలితో దారుణంగా హత్య చేసిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకున్నది. గ్రామస్తులు బంధువుల వివరాల ప్రకారం భూ తగాదాల నేపథ్యంలోని లక్ష్మీ శంకర్ అనే వ్యక్తి మల్లాజీని దారుణంగా హత్య చేయడం జరిగిందని వారు ఆరోపించారు. నటన స్థలానికి పోలీసులు పూర్తిగా పరిశీలిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన గ్రామస్తులు

### విద్యార్థులను సన్మానిస్తున్న మాజీ కోఆప్షన్ మెంబర్ చంద్రకాంత్ యాదవ్



నిర్మల్ జిల్లా తానూర్ మండలం మే 03( వుదయం విలేఖరి ) మండల కేంద్రం లోని మారుమూల గ్రామమైన జడ్పీ హెచ్ ఎస్ చదివిన బి .దనంజయ్ 10 జి . పి ఎ మండల టాపర్ గా నిలవగా.సి.హెచ్ దినేష్ 9.8 జి. పి.ఎ. సి. హెచ్. స్నేహ 9.8 జి . పి.ఏ తో ద్వితీయ స్థానం లో నిలిచారు.ఈ ఈ సందర్భంగా బోరిగం మాజీ గ్రమసర్పంచ్ మాజీ కొ అప్షన్ మెంబర్ చంద్రకాంత్ యాదవ్ . ఉపసర్పంచ్ అర్. భోజన్న యాదవ్ గారు అలాగే భోరిగం బోల్సా ,ఉమ్రి, భేంబర్ గ్రామస్థులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గారు.ఉపాధ్యాయులు టి. శ్రీనివాస్, ఎం.బోజరం, మరియు జే .మాధవరావు గార్లు .విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బొరిగం భేంబార్, ఉమ్రీ. భోల్సా గ్రామపెద్దలు.వార్డ్ మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు..

## క్రియేటివ్ కరాటే డో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ శిభిరం...

### వ్యవస్థాపకుడు మాడ సంపత్.



పరకాల మే 3 (వుదయం ప్రతినిధి): పరకాలలో గత 33 సంవత్సరాల నుండి ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న సంస్థ క్రియేటివ్ కరాటే డో వారి ఆధ్వర్యంలో మే 1 నుండి క్లాస్ లు ప్రారంభం ఐనవి, జూన్ 10 వ తేదీ వరకు ఉచిత కరాటే శిక్షణ శిభిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ కరాటే మాస్టర్, క్రియేటివ్ కరాటే డో వ్యవస్థాపకుడు మాడ సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి యొక్క ఆరోగ్యానికి ఆత్మరక్షణకు శరీర దారుడ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడే విద్య కరాటే. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా ప్రత్యేకంగా ఆడపిల్లలకు తప్పనిసరిగా నేర్పించాల్సిన విద్య కరాటే. పరకాలలో గత 33 సంవత్సరాలుగా వేసవి సెలవులలో పిల్లలకు ఉచిత కరాటే శిక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్, సింగిల్ డబుల్ నాన్ చాక్ మరియు కర్ర సామ్ విద్యలపై ఉచిత శిక్షణ శిబిరంను స్థానిక బి.యస్.ఎన్.ఎల్ కార్యాలయం లో ప్రతిరోజు ఉదయం 5:30. నుండి 7:00 గం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున పరకాల పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి కలిగి నేర్చుకోవాలని సంకల్పం ఉన్నవారు. సెల్ 9849428929 నెంబర్ కి ఫోన్ చేసి మీకు కావలసిన సమాచారం పొందగలరని తెలుపుతూ. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోరారు.

## ఆర్జేసి విద్యార్థులకు ఎన్ సి సి "బి"సర్టిఫికేట్ ల ప్రధానం

### - అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



ఖమ్మం మే 03 (వుదయం ప్రతినిధి):ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు ఎన్.సి.సి."బి "సర్టిఫికెట్ అందుకు న్నారు. ఎన్.సి.సి .విభాగంలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి వివిధ పరీక్షల్లో విజయం సాదించినందుకు ఈ సర్టిఫికేట్లు లభించాయి. ఖమ్మం (11వ)తెలంగాణ బెటాలియన్ లో జరిగిన ప్రతిభా పరీక్షల్లోవిద్యార్థులు సర్టిఫికేట్లు సాధించారు. కాగా సదరు విద్యార్దులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ గురువారం అభినందించారు. ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించడం అభినందనీయం అన్నారు. పరీక్ష ల్లో విజయం సాధించడం ద్వారా ఆర్జెసి విద్యార్థులు క్రమ శిక్షణతో ఉంటారని నిరూపణ అయ్యిందని తెలిపారు. తమ కళాశాల లో విద్య తో పాటు విద్యార్థులకు ఎన్.సి.సి.వంటి వాటిలో శిక్షణ ఇస్తూ వారిని ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దడం తో పాటు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా యాజమాన్యం, అధ్యాపక బృందం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇదే ఒరవడి భవిష్యత్ లో నూ కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి , కళాశాల ఎన్.సీసీ. ఇంచార్జి గౌతమి పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల సిబ్బంది ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి.



ఖమ్మం, మే 03 (వుదయం ప్రతినిధి) : ఎన్నికల విధుల సిబ్బంది ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి, శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్ జారీ, ఓటింగ్ అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రఏర్పాట్లు, ప్రవేశం, నిష్క్రమణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు కేంద్రంలో ఉన్నది లేనిది అడిగి తెలుసుకుని, వారికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గురించి వివరించారు. రెండేసి కౌంటర్లు ఏర్పాటుచేసినట్లు, అవసరమైతే కౌంటర్లు పెంచి, త్వరితగతిన ఓటింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన చర్యలను తీసుకోవాలని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వత్రాలు, రిజిస్టర్ల సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సహాయ రిటర్నింగ్ అధికారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి చెరుకూరి కృష్ణమూర్తి కి ఘన సన్మానం.



ఖమ్మం మే 03 )వుదయం ప్రతినిధి):ఖమ్మం పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, చెరుకూరి బ్యాంక్ చైర్మన్ మరియు వాసవి గార్డెన్స్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి కి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), ఉపాధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు (నరసింహమూర్తి), పబ్లిక్ రిలేషన్ చైర్మన్ పాల్వాయి సీతారామారావు, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి, రాయపూడి బలరాం, చెదే రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల స్థలంలో ఉన్న బోర్డు ను దొంగలించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



జయశంకర్ భూపాలపల్లి మే 3(వుదయం ప్రతినిధి) మహదేవపూర్ మండలకేంద్రంలో జర్నలిస్టుల స్థలంలో ఉన్న బోర్డు దొంగలించిన వారిపై చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గత ప్రభుత్వం మహాదేవపూర్ మండలంలో వివిధ పత్రికలలో మీడియా సంస్థలలో పనిచేస్తున్న 16 మంది అర్హులైన సీనియర్ జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి మండల కేంద్రంలోని 473 సర్వే నెంబర్లు భూమి కేటాయించి 16 మంది జర్నలిస్టులకు ప్రభుత్వం పట్టాలు జారీ చేసిందని జర్నలిస్టుల స్థలంలో ఉన్న జర్నలిస్ట్ కాలనీ అనే బోర్డు గుర్తుతెయ్యాని దుండగులు దొంగలించారని బోర్డు దొంగలించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు గతంలో కూడా జర్నలిస్టుల స్థలంలో హద్దులు వేసి ఉన్న సిమెంట్ పోళ్లను అర్ధరాత్రి సమయంలో ధ్వంసం చేయడం జరిగిందని అప్పుడు కూడా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు,

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శివకుమార్ (శ్రీనివాస్)మీర్జా ముబీన్ ఆహేమ్మద్ బేగ్, అశోక్, అబ్దుల్ మజీద్, సయ్యద్ షఫీ, కొక్కు సాకేత్, మనోజ్, లు ఉన్నారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక.



ఖానాపురం ,మే 03(వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం, మంగళవారిపేట గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువ కప్పుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఎర్రబెల్లి బలరాం, గాడుదుల యాకయ్య, గాడుదుల కుమార్, రాజారాం వేణు, ఇట్టుకూరీ బాలకృష్ణ, కరిమిల్ల పాపారావు, కున్సోతు మూర్తి,భూక్యా నరసింహ, పులిగిల్ల కొమురయ్య, నాలం పురుషోత్తం, గాడుదుల దూడయ్య, భూక్య ఈర్య,తాళ్ల సదయ్య, మడూరి హేమాద్రి, తోకల అనిల్, బందరపు రాములు,ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, రేఖ శ్రీనివాస్, చెన్నబోయిన సతీష్, కొత్తపెల్లి కర్ణాకర్, కొత్తపెల్లి రాకేష్, భూషబోయిన శ్రీనివాస్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడు పూల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పిండి కుమార్, బొమ్మగాని నవీన్ గౌడ్, ఉపాధ్యక్షులు గుగులోతు వెంకన్న, కార్యదర్శి వేములపల్లి రవి, నాయకులు కందుల ఉపేందర్, పులిగిల్ల నాగరాజు, ఎద్దు కుమారస్వామి, రాగం మల్లేష్, కావటి యాకేష్, భూషబోయిన రవికుమార్, పూర్ణ, మాచర్ల యాకయ్య, జాటోతు పూల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఎమ్మెల్యే కోరం తండ్రికి మంత్రి పొంగులేటి నివాళి



టేకులపల్లి మే 03 (వుదయం ప్రతినిధి): ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మరణించగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కోయగూడెం గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాలులర్పించారు. ఎమ్మెల్యే కోరంను ఓదార్చారు.

## ఓటు వేస్తే ఉచిత వైద్యం శ్రీ రక్షా హాస్పిటల్ , ఖమ్మం ఆఫర్



ఖమ్మం మే 03 (వుదయం ప్రతినిధి)::మే 13న పార్లమెంట్ ఎన్నికలు , 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగునున్నాయి కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీ రక్షా హాస్పిటల్ ఖమ్మం వారు ఓటు వేస్తే ఉచిత వైద్యం అనే ఆఫర్ ద్వారా వినూత్న ప్రయోగం చేసింది . ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి , ఓటు మీ వజ్రాయుధమని . ఎన్నికల్లో ఓటింగ్ ను ప్రోత్సహించడానికి ఓటు వేస్తే ఉచిత వైద్యం అని ఆఫర్ ప్రయోగం చేసిందన్నారు . ఓటు వేసిన వారికి రెండు నెలల పాటు శ్రీ రక్షా హాస్పిటల్ లో డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమని , మరియు వెట్రీట్ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచిత తెలిమెడిసిన్ ద్వారా వైద్యం అందించబడునని కావున అందరూ ఓటు హక్కును వినియోగించుకొని ఉచిత వైద్య సేవలు పొందాలని శ్రీ రక్షా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , హాస్పిటల్ డాక్టర్లు మానస , షేక్ ఏడుకొండలు , సతీష్ , గార్లపాటి వెంకటేశ్వర్లు , కాశీ విశ్వనాథం , తేజ్ కుమార్ , ఆల్తాఫ్ మరియు వైద్య బృందం వివరించడం జరిగింది .

# రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమించేందుకు కుట్ర

- పలుమార్లు కోర్టుకు వెళ్లిన తీర్పు మావైపే
- ఆక్రమణదారులతో ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

## విలేకరుల సమావేశంలో బాధితుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు




ఖమ్మం, మే 03 (వుదయం ప్రతినిధి):తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అటువంటి వ్యక్తులు మాపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అటువంటి వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం నగరానికి చెందిన బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మా నాన్నగారైన వాసిరెడ్డి నాగేశ్వరరావు 1997లో వెలుగుమట్ల సర్వేనెంబర్ 494లో ఓబుల్ రెడ్డికి చెందిన రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. ఓబుల్ రెడ్డికి ఉన్న మొత్తం 10 ఎకరాల్లో మా కుటుంబం 2 ఎకరములు, కోనా శారద 4 ఎకరములు, మిగిలిన 4 ఎకరములు 2005లో ఓబుల్ రెడ్డి వారసులైన రాములమ్మ, కొండారెడ్డి, వెంకట సుమతి, భారతి ప్లాట్లు చేసి ఐదుగురికి అమ్మేరు. అమ్మే క్రమంలో మాకు తెలియకుండా మేము కొనుగోలు చేసిన రెండెకరాలకు కూడా డిక్లరేషన్ చేసి ఇచ్చారు. 2007లో అనుమోలు భాస్కరరావు, రాంప్రసాద్ అనేవారు అక్రమంగా జిపిఏ పొంది మాభూమిలో కూడా వెంచర్ వేసేందుకు ప్రయత్నించగా కోర్టుకు వెళితే 2013లో మాకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. వారి నుండి మరలా అదే భూమిని చేపూరి సంధ్యారాణి, చేపూరి పద్మలు కొనుగోలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 2013లో ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని వస్తే 2019లో కోర్టు కొట్టివేసి మాకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఓబుల్ రెడ్డి వేలిముద్రలు ఫోర్జరీ చేశామని కేసువేసి వేదిస్తే మా డాక్యుమెంట్స్ పరిశీలించి 2017లో మాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. మా రెండు ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసిన తొలగిస్తున్నారు. సంధ్యారాణి పద్మల స్వగ్రామం బయ్యారం వారిపై అనేక కేసులు ఉన్నాయని, బీసీలు అయి ఉండి అక్రమ పద్ధతిలో ఎస్సీ సర్టిఫికెట్ తెచ్చుకొని ఎంపీపీగా ఎన్నికైతే కలెక్టర్ ఆ పదవిని రద్దు చేశారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తాసిల్దారును కూడా సస్పెండ్ చేశారు. వారి వలన మా కుటుంబానికి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని, అదేవిధంగా మా భూ పత్రాలు, కోర్టు తీర్పులు పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు. విలేకరుల సమావేశంలో మీగడ వెంకటకృష్ణ, ముళ్ళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం.

## బిజెపి మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్.





ఖానాపురం ,మే 03(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ గెలుపె లక్ష్యంగా మండలంలోని నాజీతండా, వేపచెట్టుతండ, బుదరావుపేటలోని విస్తృతంగా బిజెపి ప్రచారం నిర్వహించినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత ఎంపీ అభ్యర్థి ఈ నియోజకవర్గంలో మండలంలో గ్రామాలలో చేసిన అభివృద్ధిని వివరించుకుంటూ ఈ నెల 13న నిర్వహించే పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, బూత్ అధ్యక్షుడు అజ్మీరా రమేష్, నాయకులు రాములు, శ్రీను, రాజు, వెంకటేష్, నరేష్, గౌతమ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ప్రచారం ప్రారంభం





జయశంకర్ భూపాలపల్లి మే 3(వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం మహాదేవపూర్ మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ బ్లాక్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తెలిపారు. రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ బాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట, నాగపెల్లి, అన్నారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు పెద్దంపేట, అన్నారం గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు కార్యక్రమంలో నాగేపల్లి గ్రామంలో గడపగడప తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహిస్తూ ఈ ప్రచారంలో ప్రజలతో వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి వంశిక్రిష్ణ ను గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేయాలని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రతీ మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉపాధి హామీ కూలీలకు నాలుగు వందల రూపాయలు అమలు చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమములో, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాసరావు, జెడ్పిటిసి గుడాల అరుణ,ఎంపీపీ రాణి బాయి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీటీసీ లు మంచినీళ్ల దుర్గయ్య, రెవెల్లి మమత నాగరాజు,అన్నారం మాజీ సర్పంచ్ రమాదేవి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బండెల సత్యమ్మ,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య,మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, మాజీ వార్డ్ నెంబర్ మెషినేని రవిచందర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు బీరం బాపు రెడ్డి, కాంగ్రెస్ యూత్ జిల్లా సెక్రటరీ పర్శవేణి నాగేష్ యాదవ్,మైనార్టీ జిల్లా సెక్రటరీ గాయస్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్నెపురెడ్డి శ్రీనివాసరెడ్డి, వామన్ రావు,వరప్రసాద్,మహిళ నాయకురాలు ఒడేటి పద్మ మాజీ సర్పంచ్ బల పోష%శీ%,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు చంద్రమౌళి మండల ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు, సోహెల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎల్లగౌడ్.



ఖానాపురం ,మే 03(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం మండలంలోని కోడ్తిమాట ుతండాలోని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలనుసారం మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తూ తుక్కుగూడలో నిర్వహించిన జన జాతర సభలో రాహుల్ గాంధీ విడుదల చేసిన కాంగ్రెస్ మేనిఫెస్టోను యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి కడపకు వెళ్లి గ్యారంటీలను ప్రజలకు వివరించుకుంటూ ఎంపీ అభ్యర్థి చేతి గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం కోసం ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకుడు పనిచేయాలని తెలుపుతూ ఎమ్మెల్యే దొంతి ఆదేశానుసారం ఇంటింటికి తిరుగుతూ 5 న్యాయలు 25 గ్యారెంటీ పథకాలు మొబైల్ యాప్ లో అప్లోడ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, సీనియర్ నాయకుడు మాజీ సొసైటీ డైరెక్టర్ జాటోత్ పుల్యానాయక్, నాయకులు లావుడియా రమేష్, లక్ష్మ, వాలియా, ప్రశాంత్, మురళి, హరీష్, నాగరాజు, వినోద్, అక్రమ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మలయాళ మెగా హిట్ మంజుమ్మెల్ బాయ్స్ హిందీలో ప్రత్యేకంగా డిస్నీం హాట్స్టార్లో ప్రసారం కానుంది




హైదరాబాద్,మే 03(వుదయం ప్రతినిధి): "దర్శకుడు మరియు రచయిత చిదంబరం రూపొందించిన ఈ చిత్రాన్ని పరవ ఫిలింస్ నిర్మించారు. మే 5 నుండి డిస్నీం హాట్స్టార్లో ప్రత్యేకంగా ప్రసారం కానున్న ఈ ఉత్కంఠ భరితమైన థ్రిల్లర్ను వీక్షించి ఆనందించండి."ముంబయి, 2024: హృదయాన్ని కదిలించే సర్వైవల్ థ్రిల్లర్ "మంజుమ్మెల్ బాయ్స్" ద్వారా ఉత్కంఠ భరితమైన థ్రిల్లర్ను ప్రారంభించండి, స్నేహితుల బృందం కొడైకెనాల్ లోతుల్లోకి ప్రయాణించి, ఎవరూ తప్పించుకోలేని ప్రమాదకరమైన గోతిలో బంధించబడ్డారని తెలుసుకుంటారు. ఎలాంటి ముప్పు ఎక్కడి నుంచి వస్తుందో అనే ఒత్తిడిలో ఉన్నప్పుడు, రాబోయే ముప్పును వారు ఎదుర్కొనే సమయంలో వారి సంబంధం యొక్క బలం అంతిమ పరీక్షకు గురవుతుంది. 8.6 %×వీణఎ% రేటింగ్తో, ఈ థ్రిల్లింగ్ స్టోరీ–ఒక నిజమైన కథ ఆధారంగా రూపొందించబడింది–ఇప్పటికే వీక్షకులను వారి సీట్లకు కట్టిపడేసింది. ఇప్పుడు, మే 5, 2024 నుండి, ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకోనున్న ఈ భారీ హిట్ హిందీ, తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ భాషల్లో ప్రత్యేకంగా డిస్నీం హాట్స్టార్లో ప్రసారం అవడానికి సిద్ధంగా ఉంది.చిదంబరం దర్శకత్వం వహించిన ఈ చలనచిత్రంలో సౌబిన్ షాహిర్, శ్రీనాథ్ భాసి, బాలు వర్గీస్, గణపతి వంటి నటీనటులు తమ ఆకట్టుకునే నటనను ప్రదర్శించారు.మంజుమ్మెల్ బాయ్స్ దర్శకుడు మరియు రచయిత చిదంబరం ఇలా అన్నారు, "మంజుమ్మెల్ బాయ్స్'కు లభించిన అద్భుతమైన స్పందన చూసి నేను చాలా కదిలిపోయాను. భాషా అవరోధాలను అధిగమించి విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనించే చిత్రాన్ని రూపొందించడమే మా లక్ష్యం, మరియు దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోవడం చాలా సంతోషంగా ఉంది. డిస్నీంహాట్స్టార్తో సహకరించడం దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు నచ్చిన భాషలో సినిమాని అందుబాటులోకి తీసుకురావడం అనేది ప్రేక్షకులు అదే ప్రేమతో మరియు ఉత్సాహంతో ఆదరిస్తారని నేను మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఈ హృదయాన్ని కదిలించే ప్రయాణంలో మంజుమ్మెల్ బాయ్స్తో చేరండి, ఇది ప్రత్యేకంగా మే 5 నుండి డిస్నీంహాట్స్టార్లో ప్రసారం కానుంది

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

## పరకాల ఎమ్మెల్యే రేవూరి.



పరకాల మే 3 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం వెల్లంపల్లి, పోచారం ఎంపీటీసీ పరిధిలోని వెల్లంపల్లి, పోచారం, కామారెడ్డి పల్లి, అలియాబాద్ గ్రామాల కార్యకర్తలతో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.లిఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య మాజీ ఎమ్మెల్యే మొల్గూరి బిక్షపతి , రాష్ట్ర నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి , మండల పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో నాపై నమ్మకంతో మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించిన ప్రజలకు కార్యకర్తలకు అభినందిస్తున్నట్లు అదే ఉత్సాహంతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో కూడా పాత కొత్త నాయకులు, కార్యకర్తలు కలిసి సమిష్టిగా మరింత కష్టపడి పరకాల నియోజకవర్గం నుండి గత మెజార్టీ కంటే మూడు రేట్లు అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్య ని గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టాలని బిజెపిని ఎదగనివ్వకూడదని ఆ పార్టీలు గత పది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేశారని ఈ ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని వారిని నిలదీయాలని ఎమ్మెల్యే కోరారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల గొప్పగా మారిన ప్రజలకి ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఇప్పటికే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారెంటీలను నెరవేర్చడం జరిగిందని మిగిలిన హామీలను కూడా నెరవేరుస్తుందని అన్నారు.

లికాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీతో పాటు పంచ న్యాయ హామీలను వివరిస్తూ ప్రజలను ఓట్లు అడుగుతున్నామని బీఆర్ఎస్, బిజెపిలకు ఓట్లు అడిగి హక్కులేదని రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బిజెపి గత పది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చారో చేసిన పనులు ఏంటో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలే కానీ కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తూ, మోసపూరిత హామీలు ఇస్తూ ఓట్లు అడుగుతే ఆ పార్టీలకు ప్రజలు ఓట్లు వేస్తారా చెప్పాలని కోరారు. బీఆర్ఎస్, బిజెపి నేతలకు ఓటు వేస్తే మనకు మనమే ఉరితాడు వేసుకున్నట్లు అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు కలిగే మేలును వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి మన నాయకుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పనిచేసే కార్యకర్తకు గుర్తింపు గౌరవం ఉంటుందని ఆయన అన్నారు.

# కడియం కావ్యను భార్య మెజార్టీతో గెలిపించాలి

## మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటిరవీందర్ రెడ్డి



రాయపర్తి మే 3( వుదయం ప్రతినిధి): ఈ నెల 13న జరిగే వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ,బిజెపి అభ్యర్థులను చిత్తశుద్ధిగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యం ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. మండలం లోని కేశవపురం కోలనపల్లి ,ఆరెగూడెం, గట్టికాల్, పానేషి తండ, మైలారం, అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెధించాలని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని రెండు పార్టీలు కలిసి దేశం రాష్ట్రంలో ప్రజల మధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాలు కులాలు ప్రాంతాల వారీగా విభజించి పరిపాలన కొనసాగిస్తూ ప్రజల జీవితాల తో ఆడుకుంటూ పైశాచికఆనందాన్నిపొందుతన్నాయని తెలిపారు.కుటుంబనియంతృత్వ పరిపాలన సాగించిన కేసీఆర్ ను అసెంబ్లీలో ఎన్నికల్లో ఇంటికి సాగనంపినట్లే మతతత్వ బిజెపి పార్టీని ఈనెల 13న జరిగే లోకసభ ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపి కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రజల ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి సార్వభౌమాత్వంకోసంతమప్రాణాలనుసైతంతృణప్రాయంగా వదిలిన గాంధీ వారసుడు దేశవ్యాప్తంగా ప్రాణాలకు తెగించి పాదయాత్ర ద్వారా దేశ ప్రజల కష్టాలను తెలుసుకొని తీర్చే ఆలోచన ఔదార్యం వున్న రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణలో ఉన్న అన్ని పార్లమెంట్ సీట్లు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు, ఉల్లెంగల నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈ రెడ్డి నర్సింహ రెడ్డి, ఎస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉల్లెంగల యాదగిరి,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గూగులోత్ శ్రీనివాస్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమార్ స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, కిషన్ సేల్ అధ్యక్షులు చెరుకు నాగేశ్వరరావు, వల్లెపు కుమార్, జలగం యాకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, ఉబ్బని నవీన్, నరేందర్ నాయక్, రామా నాయక్ యాకుబ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దండా' లయ్యా.....!!!

### భారీ గజమాలతో పొంగులేటి, రఘురాం రెడ్డి పై వీరాభిమానం చాటుకున్న శ్రేణులు



వైరా మే 03 (వుదయం ప్రతినిధి):ప్రజానేత అయిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న అంటే అందరికీ అభిమానమే. కాంగ్రెస్ శ్రేణులకైతే గుండెల నిండా ప్రేమే. అదిగో ఆ జోష్ ఉప్పొంగేలా.. భారీ గజమాలను తీసుకొచ్చి.. తమ ఆరాధనను చాటారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి కారేపల్లిలో గురువారం రాత్రి ప్రచారం చేస్తుండగా.. ఇదిగో ఇలా అభిమానం వెల్లువెత్తింది.

# కొత్తగూడెంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి



కొత్తగూడెం మే 03 (వుదయం ప్రతినిధి):ఈనెల నాలుగో తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం రాత్రి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, టీజేఎస్ శివ, కొత్తగూడెం ఎన్నికల సమన్వయకర్త తుళ్లూరు బ్రహ్మయ్య, నాయకులు ఆళ్ల మురళి, చీకటి కార్తీక్, కనకరాజు తదితరులు ఉన్నారు.

# బీజేపీ గెలిచే 400 సీట్లలో ఖమ్మం ఒకటిగా ఉండాలి.

- అవినీతి కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడించండి.
- అబద్దాలు ప్రచారం చేస్తూ అందాలవెక్కిన కాంగ్రెస్ ను భూస్థాపితం చేయండి.
- రాజ్యాంగాన్ని సమగ్రంగా అమలు చేయడమే బిజెపి ధ్యేయం.
- రాజ్యాంగం రద్దు చేస్తాం అనేది కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం



ఖమ్మం మే 03 (వుదయం ప్రతినిధి):బీజేపీ గెలిచే 400 సీట్లలో ఖమ్మం సైతం ఒకటిగా ఉండాలని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఖమ్మం 2టౌన్ లో శుక్రవారం జరిగిన రోడ్ షోలో అయన మాట్లాడుతూ. కుటుంబ రాజకీయాలతో ఇక్కడ ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారని, అభివృద్ధికి ఖమ్మం జిల్లా ఆమడ దూరంలో ఉన్నదని అన్నారు. తనకు ఈసారి ఎంపీగా అవకాశం ఇసత్తే కేంద్రం నుండి ప్రత్యేక నిధులతో ఖమ్మం అభివృద్ధి చేసేలా తాను చూసుకుంటానని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని ఒక బీసీ కులం నుంచి అయ్యేందుకు భాజపా ఉపయోగపడిందని అటువంటి బిజెపి రాజ్యాంగాన్ని సగర్వంగా గౌరవించుకుంటుందని, రాజ్యాంగం రద్దు చేయటం అనేది ముమ్మాటికి చెరగని పని అని, రద్దుచేయటం ఎవరి తరం కాదని, కాంగ్రెస్ దుష్ప్రచారం మానుకోవాలని లేకపోతే ఓటుతో ప్రజలు భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కపటపు మాటలతో మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ సిగ్గుమాలిన దుష్ప్రచారానికి పాల్పడుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

రాజ్యాంగాన్ని సమగ్రంగా అమలు చేసి చిట్టచివరి అంత్యోదయ ప్రజలకు కూడా రాజ్యాంగా పలాలు అందించి, అంబేద్కర్ ఆలోచన ఆశయాన్ని సాధించడమే బిజెపి లక్ష్యమని, అందరికీ వనరులు అందరికీ అందుబాటులో ఆర్థిక ఫలాలు బిజెపి నినాదం అని, భాజపకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన అభ్యర్థించారు.

# ఆరూరి రమేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలి

## ఎమ్మార్పీఎస్ నాయకులు పర్యటన

వర్ధన్నపేట మే 2 (వుదయం ప్రతినిధి): దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి ఓటు వేయాలని బిజెపి యువ నాయకుడు ఆరూరి విశాల్ మహాజన సోషల్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్ కోరారు. వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం మండలంలోని నల్లబెల్లి తో పాటు వివిధ గ్రామాలలో జరిగిన ప్రచారంలో ఆరూరి విశాల్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలందరూ ప్రాణ భయంతో అల్లాడిపోతుంటే వ్యాక్సిన్ ను కనిపెట్టి దేశంలో అందరికీ ఉచిత వ్యాక్సినేషన్ అందించిన ఘనత మోదీ దని , ఉచిత రేషన్ మహిళల ఆత్మ గౌరవం నిలబెట్టడం కోసం ఇంటింటికి మరుగుదొడ్లు ఇంటింటికి ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందించడం జరిగిందని రాబోవు ఎన్నికలలో ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుడ్ల సుభాష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోలి సుధాకర్, యాకయ్య, సురేందర్, రాకేష్, భాస్కర్, సామెల్, రాజయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీల కు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలో అవగాహన సదస్సు.



నర్సంపేట ,మే 03(వుదయం ప్రతినిధి): నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట – 4 అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశం స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సమావేశానికి బ్రహ్మకుమారీస్ నుండి కల్పనా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సృష్టిలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న మాతృ స్థానం ఒక గొప్ప వరమని అలాంటి స్థానాన్ని పొందడానికి తల్లి పడే కష్టాన్ని వివరించి ప్రతి గర్భిణీ స్త్రీ బిడ్డ కడుపులో పడ్డప్పటినుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ బిడ్డను కనడానికి సంసిద్ధులు కావాలని, వారి ఆహారం అలవాట్లతో పాటు మానసిక, సాంఘిక విషయాలలో కూడా పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, ఎలాంటి ఆందోళనకర విషయాలు వినడం, చిత్రాలు చూడటం వల్ల ఆ ప్రభావం బిడ్డ పైన కూడా పడుతుందని ఎన్నో ఉదాహరణలతో కూడిన అంశాలతోవివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి మెడిటేషన్ చాలా అవసరమని మెడిటేషన్ పద్ధతులను వివరించి మూడు నిమిషాలు మెడిటేషన్ చేయించారు. ఈ అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నల్లభారతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ కి అంగన్వాడీ కేంద్రం ఒక అమ్మ ఒడిలాంటిదని, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడీలలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకుంటూ సలహాలు సంప్రదింపులు పాటిస్తూ ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వడానికి తల్లి సంసిద్ధురాలు కావాలని సూచించారు. అనంతరం కల్పనా తల్లులకు ఒక గిఫ్ట్, తల్లీ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బ్రహ్మకుమారిస్ ధర్మబాయి, అంగన్వాడి టీచర్ ఎండి గౌసియా, కమిటీ సభ్యులు గడ్డం భవాని, చంకేసి అనిత, క్యాతం తేజశ్రీ, వేల్పుల రజిత, తల్లులు మల్యాల మౌనిక, మద్దికాయల సాయి శ్వేత, బోడ శిరీష, ఎలబోయిన వెన్నెల, దివ్యజ్యోతి, శ్వేత, అక్షర, పవిత్ర, రమ్య, అనుపమ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అండతోనే కూలీల పొట్ట కొడుతున్న ఇసుక క్వారీల గుత్తేదారులు.?



జయశంకర్ భూపాలపల్లి మే 3(వుదయం ప్రతినిధి):అధికారుల అండతోనే ఇసుక క్వారీల గుత్తేదారులు కూలీల పొట్ట కొడుతున్నారని మహాదేవపూర్ ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ కాలేశ్వర దేవస్థానం మాజీ డైరెక్టర్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు కలికోట దేవేందర్ శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు.ప్రజా సేవకులుగా పని చేసే అధికారులు కాంట్రాక్టర్ల కు వత్తాసు పలుకుతున్న సంబంధిత శాఖ అధికారుల తీరూపై అసహనం వ్యక్తం చేసారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూలీలకు ఉపాధి కల్పించాలననే ఉద్దేశంతో సొసైటీ ద్వారా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో మ్యానువల్ పద్ధతిలో కొనసాగే విధంగా 6 ఇసుక క్వారీలను మంజూరు చేసిందని తెలిపారు ఇసుక క్వారీ కాంట్రాక్ట్ దక్కించుకున్న గుత్తేదారులు పంకెన, పెద్దంపేట్, అంబటిపల్లి, క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నుండి భారీ యంత్రాలతో ఇసుకను తోడి టిప్పర్ల ద్వారా ఒడ్డున డంపు చేస్తున్నారని తెలిపారు .ఇసుక క్వారీలలో మ్యానువల్ పద్ధతిలో కూలీలకు ఉపాధి కల్పించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారుల అండదండతో ఇసుక క్వారీల గుత్తేదారులు గిరిజన గ్రామాల కూలీల పొట్ట కొట్టే విధంగా అక్రమాలకు తెరరేపుతున్నారని ఆరోపించారు ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారికి



ఫిర్యాదు చేద్దామని కార్యాలయానికి వెళ్లినప్పటికీ అధికారి అందుబాటులో ఉండడం లేదని అసలు ఆ అధికారి విధులు ఎక్కడ నిర్వహిస్తున్నాడో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతకొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే విధులు నిర్వహిస్తున్న సంబంధిత శాఖ ఆ అధికారి వ్యవహార శైలిని గమనిస్తే ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నాడో లేక కాంట్రాక్టర్ అవతారం ఎత్తి కాంట్రాక్ట్ పనులు చేస్తున్నాడో అనే అనుమానాలు స్థానిక ప్రజలు లో వ్యక్తం అవుతున్నాయని ఆరోపించారు ఈ విషయంపై సంబంధిత శాఖ ఎండికి ఆధారాలతో ఫిర్యాదు చేస్తానని అదే కాక గ్రామాలలోని ప్రజలకు ఉపాధి అవకాశం కల్పించే విధంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని పేర్కొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి!

## – జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ, మే 03(వుదయం ప్రతినిధి) : సమాజంలోని ప్రతి వ్యక్తి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఇందుకోసం ఈనెల 13వ తేదీన జరిగే లోకసభ ఎన్నికల ఓటింగ్ రోజు నగరంలోని ప్రజలందరూ ఓటు వేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం జిల్లా స్వీప్-2024 ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, వైస్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని నగరాలలో ముంబై, హైదరాబాద్ ,వరంగల్ పెద్ద నగరాలుగా గుర్తింపు పొందాయన్నారు.

అయితే ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో అందరూ ముందుకు రావడం లేదని ఇప్పటికైనా తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి అందరూ ఓటింగ్ లో పాల్గొనాలని ఆమె సూచించారు. అర్బన్ పరిధిలో ఓటింగ్ శాతం 56 నుండి 58 శాతం వరకు జరుగుతుందని దీనిని మరింత పెంచాలని ఇందుకోసం ఓటింగ్ అవేర్నెస్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే లోకసభ ఎన్నికలలో ఓటింగ్లో ఎక్కువ శాతం ప్రజలు పాల్గొనాలని, సెలవును సొంత ప్రయోజనాల కోసం వినియోగించకుండా ఓటు వేయడానికి ప్రజలలో అవగాహన పెంచుటకు సోషల్ మీడియా ఎంతగానో ఉపయోగపడుతుందని ఓటు వేయుటకు అందరూ ముందుకు రావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది భారత దేశ ప్రజాస్వామిక వ్యవస్థ పటిష్టతకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఓటింగ్ శాతం పెంచుటకు మనమందరం కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు అనేది సామాజిక బాధ్యతని, కాబట్టి ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి ఓటింగ్ లో పాల్గొని దేశానికి కావలసిన పరిపాలకులను ఎన్నుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఇండస్ట్రియల్ హరి ప్రసాద్, మధురిమ, రాధా, రమేష్ మాట్లాడుతూ ఎన్నికల రోజున అందరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం అందరితో ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది బోనస్ ప్రభుత్వం కాదు బోగస్ ప్రభుత్వం అంటున్న పెద్ది సుదర్శన్ రెడ్డి.



నర్సంపేట ,మే 03(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలనుద్దేశించి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో గత 8 సంవత్సరాలలో ఉపాధి హామీ పనులకు ఎన్నడూ రానంత కూలీలు రావడం ఆశ్చర్యకరం రైతులను కూలీలుగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వము ఇప్పుడు రైతులను కుదేలు చేసి కూలీలుగా మార్చింది మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎస్ ఆర్ ఎస్ పి డి బి ఎం 38, 40 48 కాలువల ద్వారా 50 శాతం కూడా నీటి క్యారింగ్ కెపాసిటీని తీసుకొనిరాలేకపోయింది. పాకాల రంగాయ చెరువుల ప్రాజెక్టులను నడిపే తెలివి లేదు. గతంలో తూముల (ఓటి) ద్వారా చెరువులలో ఒక్క చుక్క కూడా నీటిని నింపకపోవడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడింది. సాగునీటి మల్లింపుపై ఇప్పటి ఎమ్మెల్యేకు కనీసం అవగాహన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. పశు, పక్షాదిలకు కూడా చుక్క నీరు లేని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. నమ్మిన రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీ. బోనస్ అన్నారు అధికాస్త బోగస్ అయ్యింది. ఉపాధి హామీ కూలీలకు 15000 ఇస్తామన్నారు. అది కూడా లేదు. కౌలు రైతులకు 12000 అన్నారు.. అది కూడా ఫెల్ అయ్యింది. 2 లక్షల రుణమాఫీ కూడా మాయమైంది. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని ఛిద్రం చేసింది తద్వారా రైతులందరూ కూలీలుగా అవతారం ఎత్తారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి కేసీఆర్ నాయకత్వాన్ని అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవితని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న , మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, పిఎసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసేందుకు వచ్చే వారికి పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలను కల్పించాలి!

## – జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మే03(వుదయం ప్రతినిధి) : మే 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలను కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, సెక్టార్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, షేడ్ నెట్ల ఏర్పాటు , ఫ్యాన్లు,కూలర్లు, పోలింగ్ సిబ్బందికి భోజన, వైద్య సేవలు, తదితర సదుపాయాల కల్పనపై అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ జరిగే మే 13 నాటికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని అన్నారు. ఈనెల 5వ తేదీ నాటికి ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగినన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో



వంద శాతం వెబ్ కాస్టింగ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద వయోవృద్ధులు, దివ్యాంగులకు సరైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఇతర నోడల్ అధికారులు మధురిమ, రవీందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న వికలాంగురాలు





జన్నారం,మే 3(వుదయం ప్రతినిధి) మండలంలోని పలు గ్రామాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులు హెూం ఓటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఇందనపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు సంగ సూరవ్వ శుక్రవారం రోజున మధ్యాహ్నం ఎన్నికల అధికారుల సమక్షంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఏనభై ఐదు సంవత్సరాల దాటిన వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారి నుండి ఎన్నికల అధికారులు వారి ఇళ్లకు వెళ్లి ఓటును స్వీకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పిఓ సత్యవాస్,ఏపీవో జీ. రవికుమార్,మైక్రో అబ్జర్వర్ ఎం సాయి కుమార్,తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,ఎస్సై సురేష్,ఆర్ఐ భానుచందర్,బిఎల్వో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి...

## : కాసాని వీరేష్ ముదిరాజ్



వికారాబాద్, మే 3,(వుదయం ప్రతినిధి ),వికారాబాద్ జిల్లాలోని పరిగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువ నాయకుడు కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ కులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాసాని వీరేష్ నివాసంలో జరిగిన ఈ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే సోదరుడు అనిల్ రెడ్డి, నాయకులు ముకుందం నగేష్, దోమ శ్రీశైలం, బాబు, టి.శ్రీకాంత్, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేద్దాం...

## : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద




కుత్బుల్లాపూర్, మే 3,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ యండమూరి ఎన్క్లేవ్ నందు డివిజన్ అధ్యక్షులు విజయ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన కేటీఆర్ రోడ్ షో సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు మద్దతుగా ఈనెల 4వ తేదీన కేటీఆర్ నిర్వహించనున్న రోడ్ షో కు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా నాయకులు,
కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నవాబ్, ఇబ్రహీం, తారా సింగ్, తెలంగాణ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కోరం పుల్లయ్య భౌతికదేహాన్ని సందర్శించిన బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు.



బయ్యారం ,మే 03(వుదయం ప్రతినిధి): ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య టేకులపల్లి మండలంలోని వారి స్వగ్రామం కోయాగుడెం నందు పరమపదించారని తెలిసి శుక్రవారం వారి భౌతికకాయాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బయ్యారం మండల ప్రెస్ క్లబ్ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి,సభ్యులు నాయిని ఇంద్రారెడ్డి, నీలారపు సంపత్,వల్లేపల్లి కపిల్,చామర్తి వినయ్, దొంతు నర్సయ్య,రచ్చ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ులో చేరికలు.



నడి కూడ. మే 3 ( వుదయం ప్రతినిధి) రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటిసాంబయ్య మరియు గన్నోజు శ్రీనివాస చారి ,మున్సిపల్ కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్ ,ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు

# యువ నాయకుడు గడ్డం వంశీని ఆశీర్వదించండి

## మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి మే 3(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువ నాయకుడు గడ్డం వంశీని ఆశీర్వదించాలని, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలో రామగిరి మండలం లో గురువారం రాత్రి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, సబ్సిడీ వంట గ్యాస్ తదితరవి అమలు చేసిందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ళు, అర్హులకు రేషన్ కార్డులు, రైతు రుణమాపి తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తామని అన్నారు రామగిరి మండలం సెంటర్నరీ కాలనీ లో రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాననీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు గడ్డం వంశీ కృష్ణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు పార్లమెంట్ ఎన్నికల్లో 12మంది కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిజెపి ఫాసిస్ట్ విధానాలను ప్రతిఘటించాలి



నారాయణపేట జిల్లా మే03 (వుదయం ప్రతినిధి) బిజెపి ఫాసిస్ట్ విధానాలను ప్రతిఘటించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు 138వ మేడే సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలు రద్దుచేసి పెట్టుబడిదారుల అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మిక వర్గంపై ఫాసిస్ట్ విధానాల అమలు చేయడంతో కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలుకు నోచుకోలేదు అన్నారు. ఉద్యోగ భద్రత కరువై కోట్లాదిమందికి ఉపాధి లేక రైతుల, కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మేడే స్ఫూర్తితో బిజెపి నరేంద్ర మోడీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా మే 13వ తారీకు జరిగే ఎన్నికల్లో కార్మిక వర్గం, రైతులు బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న కార్మిక ,ప్రజా ,రైతు, మహిళ , నిరుద్యోగుల, విద్యార్థుల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ ప్రతిఘటన కోసం సిద్ధం కావాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ పెట్టుబడిదారుల కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు మాఫీ చేసి ధనవంతులకు సేవే లక్ష్యంగా నరేంద్ర మోడీ పని చేయడానికి దేశ ప్రజలు ప్రశ్నించాలని ఆయన కోరారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు ఎర్ర జెండాని ఎగరవేసి తమ హక్కుల కోసం ఉద్యోగ ,భద్రత కోసం, కార్మిక చట్టాల కోసం పోరాడే లక్ష్యంతో ఈ మేడేను నిర్వహిస్తున్న కార్మిక వర్గం భవిష్యత్తులో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలి అనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బి నరసింహ, ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు సలీం, పార్టీ టౌన్ నాయకులు శివాజీ, నజీర్ అరుణోదయ జిల్లా అధ్యక్షులు క రాములు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయి, పార్టీ టౌన్ నాయకులు రోషన్, భగవంతు, కాశీనాథ్ గోవింద మేస్త్రి మైబుల్,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు శాతం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ.!

- నిట్‌లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఓటు హక్కు వినియోగ ప్రత్యేక ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్
- అరుదైన చిత్రాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటుపై అభినందనలు.



హనుమకొండ, మే03(వుదయం ప్రతినిధి): తక్కువ ఓటింగ్ శాతం నమోదు అవుతున్న ప్రాంతాలపై పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక దృష్టిపెట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఓటు హక్కు వినియోగం పెరిగేలా చేసిన ప్రత్యేక ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వివరించారు. కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (%జదీజ%) వరంగల్ ఆధ్వర్యంలో నిట్ లో ఏర్పాటు చేసిన ఓటరు చైతన్యం - ఛాయాచిత్ర ప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ నవీన్ సైనీ జిల్లా అధికారులకు %జదీజ% ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ ఫోటో ఎగ్జిబిషన్‌లోని ప్రదర్శన గురించి వివరించారు. అనంతరం సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగిన అనంతరం ఓటరు ప్రతిజ్ఞ బ్యానర్ పై వారు సంతకాలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ, ఓటరు చైతన్యం పై అద్భుతమైన ఛాయాచిత్ర ప్రదర్శనను నిర్వహించారని కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ ప్రదర్శనతో స్ఫూర్తి పొంది మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో తప్పకుండా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల వారిని ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్యవంతం చేసి ఓటు వేయించినప్పుడే మనం విజయం సాధించినట్లవుతుం దన్నారు. మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రజలు నిరుత్సాహానికి గురవుతున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేసవి దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల పోలింగ్ తేదీన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీటి సౌకర్యంతో పాటు షేడ్ నెట్లు, అవసరమైన చోట కూలర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల కోసం ప్రతి రెండు కిలోమీటర్ల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్ల కోసం హెల్ప్ లైన్ యాప్ అందుబాటులో ఉందని, ఈ యాప్ ను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటరు గుర్తింపు కార్డు ను యాప్ లో నమోదు చేస్తే పోలింగ్ కేంద్రం ప్రాంతము వివరాలు తెలుసుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ఓటరు చైతన్యంపై వరంగల్ నిట్ లో కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఓటర్లను ఆకట్టుకునే విధంగా ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులు అయిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (%జదీజ%) ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల్లో క్రియాశీలంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారత దేశంలో ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి ప్రస్తుత ఎన్నికల వరకూ ఉన్న వివరాలతో పాటుగా అరుదైన చిత్రాలతో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్కువ ఓటు హక్కు నమోదు అవుతున్న నిట్ ప్రాంతంలోని ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు ఈ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు (ఆదివారం) వరకూ ఈ ఎగ్జిబిషన్ కొనసాగనుందని తెలిపారు. జీఎం ఇండస్ట్రీస్ మరియు అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్వీప్ నోడల్ అధికారి భాధ్యతలు నిర్వహించిన హరిప్రసాద్, హన్మకొండ జిల్లా అధనపు స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస్, మెప్మా పీడీ భద్రునాయక్, వరంగల్ స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, నిర్వాహకులు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు భానుప్రసాద్, జిల్లా అధికారులు రాజేశ్ కుమార్, మధురిమా, రజితా రాణి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వివిధ విభాగాల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి బి.ఎమ్.సంతోష్



గద్వాల మే 3 (వుదయం ప్రతినిధి)పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరం లో గద్వాల సెగ్మెంట్, డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఆలంపూర్ సెగ్మెంట్ కు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్ ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్‌లను, ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఓటింగ్ సరళి పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ సజవుగా, సాఫీగా జరిగేలా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ పోట్ల నివాసానికి వెళ్లిన రఘురాం రెడ్డి



ఖమ్మం మే 03 (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు నివాసానికి కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచార సరళి పై మాట్లాడుకున్నారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు ఉన్నారు.

# వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు



కుకునూర్ పల్లి 03మే (వుదయం ప్రతినిధి):కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గారికి మద్దతుగా మాజీ సర్పంచ్ భద్రప్ప ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నీకి హాజరైన వైస్ ఎంపీపీ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆకుల భద్రప్పలు మాట్లాడుతూ కెసిఆర్ వెంకట్రాంరెడ్డి గెలుపు మెదక్ పార్లమెంటు అభివృద్ధి మలుపు కలెక్టర్గా పనిచేసిన వెంకట్రాంరెడ్డి ప్రజల సమస్యల తెలిసిన వ్యక్తి కెసిఆర్ హరీష్ రావు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవ కోసం ముందుకు వస్తున్న వెంకటరామిరెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు కాంగ్రెస్ బిజెపి కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోతే గోసపడతాం రైతు సంక్షేమం కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అండగా నిలబడి కేసీఆర్ గారు నిలబెట్టిన వెంకట్రామిరెడ్డికి మీ అమూల్యమైనటువంటి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బచ్చలి మైపాల్ కిరణ్ కుమార్ చారి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు విరుపాక్ష రమేష్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు కోరచరణ్ కర్ణాకర్ ముదిరాజ్ కృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు ఇరుసాల కర్ణాకర్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కనకయ్య ఉప సర్పంచ్ కనకరాజు ప్రదీప్ యాదవ్ సంతోష్ గుప్తా కనకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

# భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మునీ కలిసిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్.



నర్సంపేట ,మే 03(వుదయం ప్రతినిధి): ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయంలో జాతీయ ఎస్టి కమిషన్ చైర్మన్ మరియు సభ్యులతో కలిసి భారత రాష్ట్రపతి శ్రీమతి శ్రీ ద్రౌపది ముర్ము నీ జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ గా ఎన్నికైన తరువాత జాటోతు హుస్సేన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, భారతదేశంలో గిరిజనులకు ఎంతో ప్రాధాన్యత ఉందని దానికి నిదర్శనమే రాష్ట్రపతిగా ఎస్టి సామాజిక వర్గానికి చెందినవారు ఉండడం సంతోషకరమైన విషయం అన్నారు. ఎస్టి కమిషన్ నిధులతో గిరిజన ప్రాంతాలను అభివృధి చేస్తామని అన్నారు.

# గరీబోడి బలమైన ఆయుధం ఓటు హక్కు విలువ తెలుసుకుంటేనే బాగుపడుతం

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి మే 3(వుదయం ప్రతినిధి)గరీబోడికి బలమైన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా శుక్రవారం మంథని మండలం రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ, ఎక్లాస్ పూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు విలువ తెలుసుకోకపోతే మన బాగుపడుమని గుర్తించాలన్నారు. మన ఓటుతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన మంథని ఎమ్మెల్యే నిన్నటి వరకు అనేక సమావేశాల్లో భయబ్రాంతులకు గురి చేశారని, ఇప్పటి వరకు 35ఎంఎం ట్రైలర్ చూపించామని, ఇక నుంచి 70ఎంఎం సినిమా చూపిస్తామని మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే ఈనాడు మన ఓటు కోసం ఉపాధి హామీ పని ప్రదేశాలకు వచ్చి గరీబోళ్ల నడుమ కింద కూర్చున్నాడని, ఓటుకు ఉన్న విలువ అలాంటిదని ఆయన వివరించారు. ఆనాడు ఓటు హక్కు కేవలం ధనవంతులు, విద్యావంతులు, భూస్వాములు, ఇన్‌కం టాక్స్ కట్టేవాళ్లకు మాత్రమే ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, బ్రాహ్మణీయ పాలకులు అంటే డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ అందరికి ఓటుహక్కు ఉండాలని కొట్లాడి ఓటుహక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతున్నామని, మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమై పోతామని అన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా కేసీఆర్ ఇచ్చే రూ.2016పింఛన్ సొమ్మును రూ.2వేలు మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించానని, అభివృద్ధి పనులు చేస్తే బాగా డబ్బులు సంపాదించుకుంటున్నాడని కాంగ్రెసోళ్లు బదనాం చేసి ప్రజల నుంచి దూరం చేశారని అన్నారు. గత ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్నది ఎవరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తనలాంటి గరీబోళ్లు పైకి రావద్దని, రాజకీయంగా ఎదుగవద్దని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, 50ఏండ్లు వాళ్లు అధికారం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజల్లోకి వచ్చిమాయమాటలు చెప్తున్నారని, అబద్దాలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, అలాంటి అబద్దాలను నమ్మి మళ్లీ మోసపోవద్దని ఆయన సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మనకు అండగా ఉంటారని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకవుతారని ఆయన తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కోయగూడెంలో ముగిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి అంత్యక్రియలు.



బయ్యారం ,మే 03(వుదయం ప్రతినిధి): ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య టేకులపల్లి మండలంలోని వారి స్వగ్రామం కోయగూడెంలో ముగిసిన అంత్యక్రియలు.

కోరం పుల్లయ్య అంతిమయాత్రలో పాల్గొన్న సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు..మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ తో పాటు బయ్యారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మను మర్యాద పూర్వకంగా కలిసిన అఖిల భారత ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజు



గద్వాల మే 3 (వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మను మర్యాద పూర్వకంగా అఖిలభారత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజు, శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ చాంద్, కృష్ణ గౌడ్, మాల మహానాడు శ్రీనివాసులు కలిశారు. అంతకుముందు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన మల్లు రవికి మద్దతుగా విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ తో కలిసి అఖిలభారత ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలను బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంక్ గా వాడుకుంటుందే తప్ప అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేయులేదని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రములో ఏవిధంగా అధికారంలోకి తెచ్చుకున్నామో,కేంద్రంలో కుడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నెందుకు గాను పార్లమెంటు అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలుపుచుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందన్నారు. బిజెపి కేంద్రంలో మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చడమే కాకుండా రిజర్వేషన్లను పూర్తిగా తొలగించి అట్టడుగు వర్గాల ప్రజలను అందల్సిన రాజ్యాంగ ఫలితాలను ప్రజలకు అందకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి గౌడ్, నాగేంద్ర యాదవ్, తిమోతి, జమ్మిచేడు ఆనంద్, అమరవాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖర రెడ్డి, హనీఫ్, కరాటే సత్యం, బాలు, రాఘవేంద్ర, సత్యం, రవీందర్ రెడ్డి, జమ్మన్న తదితరులు ఉన్నారు.

# వరల్డ్ ప్రెస్ ఫ్రీడం డే"సందర్భంగా "జన నిర్ణయం" ప్రత్యేక సంచిక ఆవిష్కరణ.!



హనుమకొండ, మే 03(వుదయం ప్రతినిధి) : ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని "జన నిర్ణయం'' ప్రత్యేక సంచికను హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద అవిష్కరించారు. జన నిర్ణయం ఎడిటర్ రాజేందర్ దామెర, బ్యూరో చీఫ్ మరుపట్ల శంకర్, వరంగల్ సిటీ ప్రతినిధి అమ్జద్, పత్రిక ఫొటో గ్రాఫర్ కుమారస్వామి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన నిర్ణయం ఎడిటర్ రాజేందర్ మాట్లాడుతూ మీడియా మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగానికి సంకెళ్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజస్టులపై పెరుగుతున్న దాడులను ఖండించారు.దేశవ్యాప్తంగా ఈ ఏడాది జనవరి - ఏప్రిల్ నెలల మధ్య 134 ఘటనలు చోటు చేసుకున్నాయని ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ అనే సంస్థ ఓ నివేదికలో తెలిపిందని పేర్కొన్నారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకునేందుకు పాత్రికేయులు, విద్యావేత్తలు, యూట్యూబర్లు, విద్యార్థులు, ఇతరులపై వేధింపులు, దాడులు, అరెస్టులు, సెన్సార్‌షిప్పులు వంటి చర్యలకు పాల్పడ్డట్లు నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. చట్టపరమైన వేధింపులేగాక బెదిరించడం, ఇంటర్నెట్ కనెక్షన్లను తొలగించడం వంటి ఉదంతాలు కూడా జారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అనేది గ్రహించాలని కోరారు. పత్రికల గొంతు నొక్కితే అన్యాయానికి పట్టాభిషేకం చేసినట్లేనన్న సత్యాన్ని మరువకూడదని అన్నారు. పత్రికా స్వేచ్ఛ వర్థిల్లాలని అందుకు ప్రజలు, పాలకులు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం - బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం...

## : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, మే 3,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సుజాత, ఆగం రాజు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు,మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట :03(వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో మోదిని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు అన్నారు ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని శాయంపేట మండలం మైలారం గ్రామంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధూధిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షత ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ పాల్గొన్నారు అక్కడ కార్యకర్తలు ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ అబద్దాల ఫ్యాక్టరీ అని భయంతో ఆ పార్టీ చెప్పే అబద్ధాలకు మోసపోవద్దని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నరు

# మండల సర్వసభ్య సమావేశం నిరవధిక వాయిదా



మర్రిగూడ, మే 03, (వుదయం ప్రతినిధి) : మర్రిగూడ మండల సర్వసభ్య సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో జీ.సి మునయ్య తెలిపారు. గురువారం ఇంచార్జీ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు జరగవలసిన ఈ సమావేశం కోరం రాని కారణంగా మరుసటి రోజుకు వాయిదా పడింది. శుక్రవారం నాటి సమావేశానికి కూడా ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో నిరవధిక వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.

# సరసన పెల్లి గ్రామం లో నీటి కొరత, నీటి తండ్లటా అనే వార్త అవాస్తవం

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య



కొత్తగూడ మే 03(వుదయం ప్రతినిధి ): సరసన పెల్లి గ్రామంలో నీటి కొరత,నీటి ఏద్దడి ఉందని మే 2 వ తేదినా వివిధ దినపత్రికల్లోఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియాలో ప్రచురించిన వార్త వాస్తవం కాదని అవాస్తవం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మే 2 వ తారీఖున సోషల్ మీడియాలో వివిధ దినపత్రిక ల్లో వచ్చిన సీతక్క ఇలాకా లో సరసన పల్లి గ్రామంలో నీటి సమస్య అంటూ తప్పుడు వార్త కథనాలు రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ అన్నారు. సరసన పెల్లి గ్రామంలో నీటి ఎద్దడి నీటి కొరత లేదని జిల్లా అధికారులు వెంటనే గ్రామానికి వెళ్లి నీటి కొరతపై గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారని దానిపై జిల్లా అధికార బృందం ప్రజల వద్ద నుండి వివరణ కోరగా తమకు నీటి సమస్య లేదని మిషన్ భగీరథ నీరు వస్తుందని అధికారులతో విన్నవించుకున్నట్టు తెలిపారనీ అన్నారు.వేసవి కాలంను దృష్టి లో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో నీటి సమస్య ఏర్పడకుండా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి బోర్ పాయింట్ లు వేసి నీటి సమస్యల తలేత్తకుండా నీటి సదుపాయాలు కలిపిస్తున్నారని అన్నారు .కొందరు పత్రిక, మీడియా సోదరులు లేని సమస్యను ఉన్నట్టుగా క్రియేట్ చేసి తమ సొంత స్వార్థం కోసం పనిచేస్తున్నారనీ అన్నారు.జర్నలిస్టులు అంటే సమాజంలోని సమస్యలు ఉన్నది ఉన్నట్టుగా చూపించాలి తప్ప లేని వాటిని క్రియేట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దనీ తెలిపారు.నేటి ఈ సమాజం లో చెరువులోని నీటిని తాగే పరిస్థితి ప్రజలకు ఉందా అని ప్రశ్నించారు.సరసన పెల్లి గ్రామానికి ప్రతిరోజు మిషన్ భగీరథ నీరు తప్పకుండా వస్తుందనీ ఆ గ్రామం లో నీటి కొరత లేదని ఆ గ్రామంలో ఎవరిని అడిగినా చెబుతారనీ అన్నారు.కావాలని సీతక్క గారిని బదనాం చేయడానికి కొందరు చేస్తున్న రాజకీయ కుట్రలో మీడియా మిత్రులు బలి కావద్దనీ అన్నారు.కావున మీడియా మిత్రులు ఈ లాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని సమస్య లేవి వున్నా తమ దృష్టి కి తీసుకురావాలి అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి పార్లమెంట్ కొత్తగూడ ఎన్నికల ఇన్చార్జి, భానోత్ రూప్ సింగ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్తగూడ ఎన్నికల ఇన్చార్జి, కందిమల్ల మసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్, సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షుడు, కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ, హలవత్ సాలుకి సురేష్ ఎంపిటిసి కొత్తగూడ, వెలుదండి వేణు కొత్తగూడా టౌన్ ఉపాధ్యక్షులు, నునావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక.

## ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పరిశీలన



హైదరాబాద్,మే 03(వుదయం ప్రతినిధి): పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు.పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా శేర్లింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి శశాంక శుక్రవారం పరిశీలించారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గంలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పోస్టల్ బ్యాలెట్ సేకరణ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు జాగ్రత్తలు సూచించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అనవసర తప్పిదాలకు పాల్పడకూడదని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి వెంట శేర్లింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ స్నేహ, డిప్యూటీ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లా పై దొంగ ప్రచారాన్ని ఆపండి



నారాయణపేట జిల్లా మే03 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ను రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి దొంగ ప్రచారం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం శుక్రవారం ఒక ప్రకటన లో విమర్శించారు.నారాయణపేట జిల్లా ను రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గాని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు.ఎస్సార్ రెడ్డి కి దమ్ముంటే నిరూపించాలన్నారు. ప్రజల సంక్షేమం మరిచి ఆహంకారంతో వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే కు ప్రజలు తగిన బుద్ది చెప్పిన ఆయనలో మార్పు రాలేదన్నారు. జిల్లా ఏర్పాటు లో ఎస్సార్ రెడ్డిది ఎలాంటి పాత్ర లేదన్నారు.అన్ని వర్గాల ప్రజలు, యువకులు జిల్లా కావాలని ఉద్యమిస్తే ప్రజల ఆకాంక్ష ను ఎమ్మెల్యే గా అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా ముఖం చాటేశాడన్నారు.జిల్లా కావాలని ఉద్యమిస్తే పోలీసులతో యువకులపై లాఠీచార్జీ చేయించిన ఎస్సార్ రెడ్డికి జిల్లా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న జిల్లాను, జిల్లా ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తుందని, జిల్లా ను రద్దు చేసే ప్రసక్తే లేదన్నారు.

కేవలం రాజకీయ లబ్ది కోసమే కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తూన్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత సృష్టించా లని చూస్తున్న మాజీ ఎమ్మెల్యేకు బి. ఆర్. ఎస్ పార్టీకి ఎంపి ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదన్నార

# విద్యార్థి ని సన్మానించిన డీఈఓ యాదయ్య



జన్నారం,మే 3(వుదయం ప్రతినిధి) పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ని మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎన్.యాదయ్య సన్మానించారు.కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్కాసి రఘు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 9.8 జిపిఏ సాధించిన సందర్భంగా శుక్రవారం రోజున పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థికి డిఇఓ పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి చౌదరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో బియ్యం పట్టివేత



నారాయణపేట జిల్లా మే03 (వుదయం ప్రతినిధి) టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 4.8 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్టు నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సుభాష్ రోడ్ లోనీ నర్సింలు, అనంతయ్య లకు చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారం తో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 4.08 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన నర్సింహులు, అనంతయ్య ల పై డిటీ పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎంపీ గా గోమాస శ్రీనివాస్ నే గెలిపించాలని బిజెపి ప్రచారం



రామకృష్ణాపూర్, మే 03(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ లోని నాగార్జున క్వార్టర్స్ లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గొమాస శ్రీనివాస్ ని గెలిపించాలని మరొక్కసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి గా గెలిపించుకోవాలని పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి అభ్యర్థి గొమాస శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కట్ట ఈశ్వర చారి,మాసు సత్యనారాయణ,బంగారు వేణుగోపాల్,వైద్య శ్రీనివాస్,ఠాగూర్ ధన్ సింగ్, శ్రీనివాస్,ఓరుగంటి సాయికృష్ణ, పాకాల ప్రభాకర్,ముస్తాల ఎల్లేష్,నాయక్,రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం నుండి కాంగ్రెస్ లో చేరికలు...



మర్రిగూడ, మే 03, (వుదయం ప్రతినిధి): మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ లోక్సభ ఎన్నికల ఇన్చార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో కాట వెంకటయ్య రమేష్ రాజిరెడ్డి ఎల్లయ్య తదితరులు ఉండగా వారి వెంట కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, చిట్యాల రంగారెడ్డి, నర్సి యాదవ్ తదితరులు ఉన్నారు

# బస్ షెల్టర్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ భూక్యా రమేష్




శాయంపేట: మే 3 (వుదయం ప్రతినిది) హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో కీర్తిశేషులు గుగులోతు నరహన్ జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను సూర్య నాయక్ తండ మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గుగులోత్ శంకర్ తండ్రి అయిన నరహన్ జ్ఞాపకార్థం కోసం సూర్య నాయక్ తండలో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని అన్నారు. ఉన్న ఊరికి ఏదో ఒకటి చేయాలని గొప్ప ఆలోచనలతో మరియు తండ్రి మీద ప్రేమతో బస్సు షెల్టర్ నిర్మాణం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. బస్ షెల్టర్ నిర్మాణం కోసం 92,000 రూపాయలు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,లింగు నాయక్,రాజు,అజ్మీరా దూదా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడు రవీందర్ పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన చేన్నమనేని శ్రీనివాసరావు



కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం నమస్తే తెలంగాణ సీనియర్ పాత్రికేయులు కనుక సంజీవ్ కూతుర్ల సారీ ఫంక్షన్ కి హాజరై ఆ చిన్నారులను ఆశీర్వదించిన సి ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు

# కాంగ్రెస్ బహిరంగ సభాస్థలిని పరిశీలించిన

**రాష్ట్ర ఎక్సేంజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**
**కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య**
**వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి**
**గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్**



గద్వాల మే 3 (వుదయం ప్రతినిధి)నాగర్‌కర్నూల్ కర్నూలు పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో నిర్వహించే బారీ బహిరంగ సభకు ఈనెల 5వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాకు విచ్చేస్తున్న ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరవుతున్న ఎర్రవల్లి చౌరస్తాలో సభాస్థలిని రాష్ట్ర ఎక్సేంజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 5న నడిగడ్డలో జరిగే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ బహిరంగ సభ విజయవంతం చేయుటకు జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైనది.. దానిని దుర్వినియోగం చేయరాదు

**మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లో 'భారత సుదర్శన్' కు బిక్కు సద్ధారకిత మద్ధతు**



హైదరాబాద్ మే 3 :'మల్కాజిగిరి పార్లమెంట్' ఎన్నికల్లో మద్ధతు ఇవ్వాలని కోరుతూ ''పూజ్య బిక్కు సద్ధారకితకు గారికి" స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న 'భారత సుదర్శన్' మద్ధతు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా 'పూజ్య బిక్కు సద్ధారకిత మాట్లాడుతూ.. సామాన్యులకు కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మహనీయుడన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైనదని, దానిని సామాన్యులకు వేసి గెలిపించడం ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసి ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. "భారత సుదర్శన్" ఒక సామాన్యుడిగా 'మల్కాజిగిరి పార్లమెంట్' ఎన్నికల్లో పోటీ చేయడం మంచి పరిణామమని, అతనికి మద్ధతు తెలిపి గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. పేద, మధ్య తరగతి, బడుగు బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేరాలంటే, మల్కాజిగిరిలో నిజమైన అభివృద్ధి జరగాలంటే సామాన్యుల ప్రతినిధిగా ఎన్నికల్లో నిలబడ్డ 'భారత సుదర్శన్' యొక్క 'గాజులు (%ధ్ఖుఅస్త్రశ్రీవం%)' గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా తనకు మద్ధతు తెలిపిన పూజ్య బిక్కు సద్ధారకితకు భారత సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఖుదాబాక్ష్పల్లిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం...



మర్రిగూడ, మే 03, (వుదయం ప్రతినిధి) :భువనగిరి లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ మాతంగి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఖుదాబాక్ష్పల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖుదాబాక్ష్పల్లి ఎంపీటీసీ తుమ్మల వరప్రసాద్, గ్రామ మాజీ సర్పంచ్ రమావత్ పాండు, వంగాల సత్యనారాయణ రెడ్డి, శిరగొని లింగమయ్య, గ్రామ యువకులు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన డీఈవో



జన్నారం,మే 3(వుదయం ప్రతినిధి) మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మంచిర్యాల డిఈఓ ఎన్. యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున మండలంలోని జన్నారం,కొత్తపేట,జువ్విగూడా, మన్నెగూడ, ఇంధనపల్లి గ్రామాలలోని పలు ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమిక ఉన్నత,ఉన్నత పాఠశాలలోని జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు పనులను దగ్గరుండి చేపించి పనులను వేగవంతం చేయాలని,నాణ్యత ఉండాలని,ప్రతి పాఠశాలలో కచ్చితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, సెక్టోరియల్ అధికారి చౌదరి,కలమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి,పిఆర్ఏఈ సతీష్,సీఆర్పీలు శేఖర్,శివ,దయాకర్,రవి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



ముధోల్ ,మే 03(వుదయం ప్రతినిధి): ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా తానూర్ మండల కేంద్రంలోని మారుమూల గ్రామమైన జెడ్పిహెచ్ఎస్ బోరిగాంలో చదివిన దనంజయ్ 10 జీపీఏ సాధించి మండల టాపర్ గా నిలిచారు. అదేవిధంగా సి హెచ్ దినేష్ 9.8 జీపీఏ, సీహెచ్. స్నేహ 9.8 జీపీఏ తో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బోరిగం గ్రామసర్పంచ్ చంద్రకాంత్ యాదవ్, ఉపసర్పంచ్ భోజన్న యాదవ్, అలాగే భొరిగం బోల్సా ,ఉమ్రి, భేంబర్ గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బోజరం, మాధవరావు విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో పరకాల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల చేరిక.



పరకాల మే 3 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణ బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మండల అధ్యక్షుడు దగ్గు విజేందర్ రావుతో పాటు దుబ్బాక నటరాజ్ ,పొట్లపెల్లి సుధాకర్ రావు, దగ్గు మాధవరావు, కొక్కిరాల సంపత్ రావు, పోలినేని విజేందర్ రావు, కొడటి బాపురావు, దగ్గు రమేష్ రావు, దగ్గు రవీందర్ రావు, దగ్గు దిలీప్ రావు, దగ్గు ప్రేమ్ చందర్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ నుండి 50 మంది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దగ్గు విజేందర్ రావు మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి భారతదేశానికి ఎనలేని కృషి చేస్తున్న బిజెపి పార్టీ పై ఉన్న మక్కువతో ఇంతకుముందు ఆర్ఎస్ఎస్ పార్టీలో పనిచేసిన వ్యక్తిగా రాబోయే ఎన్నికలలో మరో మారు ప్రధానిగా నరేంద్ర మోడీని చేయాలనే సంకల్పంతో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై బిజెపిలో చేరానని అన్నారు. దేశం సంక్షేమంగా ఉండాలంటే నరేంద్ర మోడీ రైతుల కోసం, పేద, ధనిక వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారాని దేశమే తన కుటుంబంగా భావించే నరేంద్ర మోడీ పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న , మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పరకాల పట్టణ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రచార హోరు, ఉపాధి హామీ కూలీల ఓట్లకై అభ్యర్ధన



మర్రిగూడ, మే 03, (వుదయం ప్రతినిధి) :భువనగిరి లోకసభ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఖుదాబాక్ష్పల్లి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీజేపీ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి వారి ఓట్లను అభ్యర్థించినట్లు రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ షుగర్ ఫ్యాక్టరీ లో కార్మికుల మేడే వేడుకలు



నిజాంబాద్ మే 3 ( ) నిజాంబాద్ జిల్లా బోధన్ శంకర్ నగర్ ఫ్యాక్టరీ కాలనీలో శుక్రవారం ఐఎఫ్టియు శ్రామిక స్పందన 138 మే డే సందర్భంగా భారత ప్రగతిశీల మహిళా సంఘం బోనుగుల లలిత ఆధ్వర్యంలో జరిగిన భారత కార్మిక సంఘాల సమైక్య శ్రామిక స్పందన ఐఎఫ్టియు షుగర్ ఫ్యాక్టరీలో మేడే జెండా ఎగరవేయడం జరిగింది పెద్ద ఎత్తున ఇందాకలతో ఫ్యాక్టరీ కార్మిక నాయకులు డి సాయిలు షేక్ అబ్దుల్ షేక్ గోరే బాయ్ జంటని ఎగరవేస్తూ 138 మేడే సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది కార్మిక పోరాటాలు 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలుగా మార్చిన కార్మికులు సాధించుకున్న రోజుగా గుర్తు చేశారు ఈ మే డే కార్మిక నాయకులు జాంగిర్ షేక్ అబ్దుల్ ఖాదర్ షబానా మహిళా సంఘం సుశీలమ్మ షేక్ ముస్కాన్ అరుణోదయ కళాకారులు డప్పు సాయిలు తమ అరుణోదయ డప్పుల ద్వారా జెండా అష్కరణ జరిగినది విప్లవ అభినందనలతో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు శ్రామిక స్పందన ఘనంగా జరిగింది.

# ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శ్రీమతి కరోల్ ఫుర్టాడో



హైదరాబాద్, మే 3, 2024: ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మే 1, 2024 నుండి అమల్లోకి వచ్చేలా మూడు సంవత్సరాల పాటు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శ్రీమతి కరోల్ ఫుర్టాడో నియమితులైనట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ శ్రీమతి కరోల్ ఫుర్టాడో నియామకాన్ని ఆమోదించింది. బ్యాంక్ తదుపరి 8వ ఎ జి ఏం బ్యాంక్ తన వాటాదారుల ఆమోదాన్ని కోరుతుంది. ఫుర్టాడో బ్యాంక్ ప్రారంభం ఉన్నారు. చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ అండ్ సర్వీస్ క్వాలిటీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్స్ సిబిఓ తో సహా పలు కీలక పదవులను చేపట్టారు. ఏం ఎస్ ఫుర్టాడో ప్రముఖ వ్యాపారం, బ్యాంకింగ్ కార్యకలాపాలు, క్రెడిట్, అనుభవంతో వస్తుంది. ఉజ్జీవన్‌కు నిర్మించిన నాయకత్వ బృందంలో ఆమె కీలక సభ్యురాలు. -ఏం ఎఫ్ ఐ నుండి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా సంస్థ యొక్క పరివర్తనలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఉజ్జీవన్‌ను పని చేయడానికి ఒక గొప్ప ప్రదేశంగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె గతంలో ఏ యెన్ జెడ్ బ్యాంక్ మస్కట్ సెంచూరియన్ బ్యాంక్ లిమిటెడ్‌తో కలిసి బాధ్యతలు నిర్వహించారు . 2009లో, కరోల్ ఆమె ప్రదర్శించిన వృత్తిపరమైన నిబద్ధతకు గుర్తింపుగా ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ ద్వారా ఫైనాన్షియల్ ఉమెన్స్ అసోసియేషన్ అవార్డును అందుకున్నారు. ఆమె మౌంట్ కార్మెల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, బెంగుళూరు నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్, బోస్టన్ నిర్వహిస్తున్న వ్యూహాత్మక నాయకత్వ కార్యక్రమాలలోపాలు పంచుకున్నారు

# గంగారెడ్డి వర్ధంతి వేడుకలు...

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ కాలనీ ప్రాంతానికి చెందిన బలిజ గంగారెడ్డి తృతీయ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పట్టణంలోని పలువురు నిరుపేదలకు అన్నదానాన్ని అందజేశారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు రోగులకు పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గంగారెడ్డి దళితుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని తెలిపారు ఆయన సింగిల్ విండో వైస్ చైర్మన్ గా చేసిన సమయంలో రైతులకు ఎంతో సహాయం చేశారని ఆయన సేవలను కొనియాడారు ఆయన లేని లోటు తీరనిదని పలువురన్నారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ బద్ది సుజాత మురళి బలిజ పద్మా రాజారెడ్డి అంబేద్కర్ సంఘ నాయకులు ఉయ్యాల నర్సయ్య పసుల కృష్ణ ప్రసాద్ ఉయ్యాల శోభన్ గురువంతుల సత్తయ్య సామల వేణుగోపాల్ గడేల రాజు బలిజ శివప్రసాద్ బుల్లె గంగాధర్ బలిజ రాజశేఖర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సునీతమ్మ విజయం ఖాయం...

**: మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మే 3,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా 13,14వ డివిజన్ల పరిధిలో ఆయా కాలనీలలో కార్పొరేటర్లు ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ బస్టాప్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా శ్రీనివాసనగర్ కమాన్ వద్ద నుండి భారీ ర్యాలీగా డివిజన్ల పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఇంటింటికీ వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు,సభ్యులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోదీ కి ఓటేస్తే రాజ్యాంగం రద్దు

**-కాంగ్రెస్ పార్టీతోనే రాజ్యాంగానికి పరిరక్షణ**
**-రిజర్వేషన్ లకు ఎసరు పెట్టిన భాజాపా**
**-తెలంగాణ రాష్ట్రానికి పైసా ఇవ్వని మోదీ**
**-భాజాపా ఒక భోగస్ వాట్సాప్ యూనివర్శిటీ**
**-బీ ఆర్ ఎస్ పార్టికి ఓటు అడిగే హక్కు లేదు**
**-ధర్మపురి నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి**
**-పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని 2 లక్షల మెజారిటీ తో గెలుపించుకుంటాం**



ధర్మపురి(ఎండపల్లి)మే 03(వుదయం విలేఖరి): మోదీ కి ఓటేస్తే రాజ్యాంగం రద్దు కే వెళుతుందని రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని,ధర్మపురి నియోజక వర్గ సమస్య ల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిలుస్తామని, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ నీ 2లక్షల మెజారిటీ తో గెలిపించాలని తెలంగాణ
సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎండపల్లి మండలం లోని రాజారాం పల్లి గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ జన సందోహం తో విజయవంతం కాగా అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి సిఎం రాలేక పోయినా ప్రజలు ఎండను లెక్క చేయక వేచి చూడడం గమనార్హం.సాయంత్రం సభా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబు తో కలసి రాగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోను గోటి శ్రీనివాసరావు మెమొంటో శాలువాను సీఎం రేవంత్ రెడ్డి కి అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ధర్మపురి నియోజక వర్గం తో పాటు పెద్దపల్లి పార్లమెంటు ఏడు నియోజక వర్గాలకు ఎంతో చరిత్ర ఉందని అన్నారు. మంథని నియోజక వర్గం నుండి పీవీ నరసింహారావు,దుద్దీల్ల శ్రీ పాద రావు వంటి నాయకులు ప్రాతి నిధ్యం వహించారని మంత్రీ శ్రీధర్ బాబు పెద్ద పల్లి పార్లమెంట్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలనీ సూచించారు.సింగరేణి పారిశ్రామిక నగరం లో మరో విద్యుత్ ప్లాంట్ నూతనంగా నిర్మిస్తామని, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, పాలకుర్తి లిఫ్ట్ పనులు, రామగుండంలో 800 యూనిట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగే హక్కు లేదని, బీఆర్ఎస్ పార్టీ నీ పాము తో పోల్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాముని చంపారని ఇప్పుడు తల పై ఓటు అనే ఆయుధంతో కొట్టి బొంద పెట్టాలని సూచించారు.భాజాపా బోగస్ యూనివర్శిటీ అని, మతం పేరుతో రాజకీయమే తప్పా అభివృద్ధి లేదని తీవ్రంగా విమర్శిం చారు.జన గణన చేయక పోవడం అందులో భాగమే నని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె జనాభా లెక్కలు చెసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు పెంచుతా మని అన్నారు. ఆర్ ఎస్ ఎస్, మనువాద పార్టీ భాజాపా అని విమర్శించారు. మోదీ భాజాపా ప్రభుత్వం ఏర్పడాలని అనడం లేదనీ 400 సీట్లు కావాలని అడుగుతున్నారని దీని వెనుక కుట్ర ప్రజలు గ్రహించాలని బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చాలనే వ్యూహం భాజాపా చేస్తుందని అన్నారు. పెద్ద పల్లి పార్లమెంట్ పరిధి లోని అన్ని నియోజక వర్గాల సమస్యలని పరిష్కరించే భాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. తెలంగాణ విభజన చట్టాన్ని తుంగ లో తొక్కిన ఘనత, ఐఐఎం, ఐటీఐఆర్ ప్రాజెక్ట్ లకు, బయ్యారం ఉక్కు గనులకు మొండి చెయ్యి ఇచ్చారని అన్నారు. తెలంగాణకు ఏమీ చేయని భాజాపా ను గాడిద గుడ్డు తో పోల్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ నీ 2 లక్షల మెజారిటీ తో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్, ఎమ్మెల్యే లు రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు ప్రేమ్ సాగర్ రావు,వివేక్ వెంకటస్వామి , గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు,తాటీపర్తి శైలేందర్ రెడ్డి, సంఘన భట్ల దినేష్, మహ్మద్ బషీర్,నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం...

**: డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



కుత్బుల్లాపూర్, మే 3,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్
పరిధిలోని నిజాంపేట్ 21వ డివిజన్ లో డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష ముదిరాజ్ సారధ్యంలో బిఅర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ సుజాత, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-ముస్లింల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ మాత్రమే**
**-కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ మైనార్టీ విభాగం ఇంచార్జీ లు మాక్సూద్ , హబీబ్**
**-మస్జిద్ ల వద్ద ఓట్లను అభ్యర్థించిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు**

నాగర్ కర్నూల్ మే 05(వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మస్జిద్ ల వద్ద నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జీ లు మాక్సూద్ , హబీబ్ ఉర్ రహ్మాన్ లు అన్నారు. ముస్లింలకు పాంప్లెట్లు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మల్లు రవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారని ముస్లిం మైనార్టీలు చేతి గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని ప్రభుత్వం ముఖ్యంగా సంక్షేమాన్ని పక్కనపెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. కేవలం ఓట్ల కోసమే ముస్లింలపై ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారని రిజర్వేషన్లను తొలగిస్తామని బహిరంగంగా ఒక ప్రధాని స్థాయిలో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం నాలుగు శాతం రిజర్వేషన్లను అమలు చేయడం వల్ల ముస్లింలలో వెనుకబడిన వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. ముస్లింలు ఆలోచించి ఓటు వేయాలని మీ ఓటు పక్కదారి పడితే అది బిజెపికి బలం అవు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఎల్లప్పుడూ ముస్లింలకు అండగా ఉంటుందని వారన్నారు. దేశంలో కులం,మతం అనే భేదం లేకుండా అందర్నీ సమన్యాయంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అన్ని వర్గాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సమాజంలోని అసమాన తలను తొలగించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వారన్నారు.



కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి మల్లురవిని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుందామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖిజర్, మున్సిపల్ కౌన్సిలర్ ముహమ్మద్ నిజాం. కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు ఖాదర్, నూర్ తదితరులు పాల్గొన్నారు

## వెలువర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉక్కుర్తి స్వామి



వుదయం /వలిగొండ: మండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్షులుగా మాజీ ఉప సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉక్కుర్తి స్వామిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వెలువర్తి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కుర్తి స్వామి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించడానికి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, వెలువర్తి ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మండల నాయకులు గరిసె రవి, బత్తిని లింగయ్య, బోళ్ల శ్రీనివాస్, చిలుకూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న గౌడ్, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, కల్లూరి చంద్రయ్య, బైరు సైదులు గౌడ్, బూడిది ఈదయ్య, పరకాల ముత్యాలు, దుడ్డు రమేష్, ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద బిక్షమయ్య, పిట్టల గణేష్, కాసుల నవీన్, చెవ్వ మధు, ఎడవెల్లి నరసింహ, కల్లూరి హరికృష్ణ, నాగరాజు, మల్లం ఉపేందర్, పోలేపల్లి ప్రభాకర్, బూడిద జహంగీర్, బొజ్జ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కల్తీ కల్లును నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం

**జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**
**ఆర్టీసీ బస్టాండ్ లో మాదకద్రవ్యాల వాడకం నిషేధం గోడ పత్రిక విడుదల**

నాగర్ కర్నూల్ మే 03(వుదయం ప్రతినిధి)గంజాయి కల్తీ కల్లును నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ లో డి సి ఆర్ బి డిఎస్పి
సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగినటువంటి మాదకద్రవ్యాల వాడకం నిషేధంపై పోస్టర్లు జిల్లా ఎస్పీ విడుదల చేశారు , అనంతరం జిల్లా బస్ స్టాండ్ లో మాదక ద్రవ్యాల నిషేధం పై పోస్టర్ అతికించారు , గంజాయి మరియు కల్తీకల్లుని నిర్మూలిద్దాం మన సమాజాన్ని కాపాడుకుందాం అని బస్టాండ్ లో ఉన్న పబ్లిక్ ను ఉద్దేశించి దిశ నిర్దేశం చేశారు తల్లిదండ్రులు మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఏలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు, 14 ,15 నుండి 16 సంవత్సరాల పిల్లలు గంజాయిలకు అలవాటు పడుతున్నారని
మా దగ్గరికి చాలా కేసులు వస్తున్నాయని తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండి మీ యొక్క పిల్లలను ఏలాంటి చెడు అలవాట్లకు గురి కాకుండా కాపాడుకోవాలని తెలిపారు , ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డిఎస్పి
సత్యనారాయణ ,నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ ,నాగర్కర్నూల్ సిఐ కనకయ్య నాగర్ కర్నూల్ డి సి ఆర్ బి సిఐ ఉపేందర్ , నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ తో పాటు దాదాపుగా వందమంది జనరల్ పబ్లిక్ తదితరులు పాల్గొన్నారు
ఇట్లు
జిల్లా పోలీస్ కార్యాలయం
నాగర్ కర్నూల్ జిల్లా .





## ఐ ఎన్ టి యు సి 77వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా



రామకృష్ణపూర్, మే 03(వుదయం ప్రతినిధి)ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా.సంజీవరెడ్డి ఆదేశానుసారం ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో ఐఎన్టియుసి 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఐఎన్టియుసి ఆఫీస్ లో ఆర్కేపీ సిహెచ్పి లో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఐఎన్టియుసి ఎప్పుడు కార్మికుల పక్షాన పోరుడుతుందని కార్మికుల సమస్యల గురించి యాజమాన్యాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తుందని అన్నారు.అలాగే ఎంపీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమములో పిట్ సెక్రెటరీ శనిగారపు రాములు,ఆకుల రాజన్న,గోపతి శ్రీనివాస్,ముస్తఫా,రమేష్ బాబు,కార్మికులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిపోగొట్టుకున్న మొబైల్ అప్పగింతలి

నిజాంసాగర్, మే 03 (వుదయం ప్రతినిధి): కల్వేర్ మండలంలోని మాసనపల్లె గ్రామానికి చెందిన ఉప్పరి సాయిలు అనే వ్యక్తి గత మూడు నెలల క్రితం తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోక అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సి ఈ ఐ ఆర్ వెబ్ సైట్ సహాయంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు ఫిర్యాదుదారుడు ఉప్పరి సాయిలుకు శుక్రవారం మొబైల్ ఫోన్ అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని కాపాడుదాంలి



నిజాంసాగర్, మే 03(వుదయం ప్రతినిధి): మున్నూరు కాపుల ఆత్మగౌరవాణి కాపాడుకుందాం అని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా సేవ రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ వెలుగునిచ్చారు. శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో గల బేడీల మైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద మున్నూరు కాపుల సమావేశం నిర్వహించారు. ఈ పార్లమెంటు ఎలక్షన్ లో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లో ఉన్న మున్నూరు కాపులు ఎవరు ఏ పార్టీలో ఉన్న వారిని గెలిపించుకోవాలని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో భరోసా అభ్యర్థి గాలి అనిల్ కుమార్, కరీంనగర్ భాజపా ఎంపీ
అభ్యర్థి బండి సంజయ్, కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ లను గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు రామిని సందీప్ పటేల్, శివ, తోట సాయిల్ పటేల్, వుదయం ప్రతినిధి గుర్రపు వెంకన్న, గుర్రపు సందీప్, గోపాల్, భాస్కర్, చీకోటి నారాయణ, జగన్, సాయిలు, ఆర్ గంగయ్య, ఆర్ పండరి, కమ్మరి కథ బాలరాజ్, చిన్నోళ్ల గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సయ్యద్ సద్రుద్దీన్ షా ఉర్సు

**భక్తి శ్రద్ధలతో గందోత్సవం**
**నేడు ఖాత్మే ఖురాన్**



నాగర్ కర్నూల్ మే 03(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని నాగనూలు రోడ్డునగల సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలలలో భాగంగా రాత్రి గంధోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తిఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహబుబ్ సుభాని వీధిలోని షేఖ్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలు దేరి భక్తి వచనాలు,డప్పు సాధనతో దర్గా వద్దకు గంధం భకతిశ్రద్ధలతో చేరుకుంది. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు,అన్న,ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం ఉదయం భక్తులకు పెద్ద యెత్తున అన్నదానం నిర్వహించారు. ఆదివారం దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ఖతమే ఖురాన్ ఇతర ధార్మిక,ఆధ్యాత్మిక కార్ర్యమాలు,ప్రసాద వితరణ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## మస్జిద్ కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ సమద్



జయశంకర్ భూపాలపల్లి మే 3(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం జామా మస్జిద్ కమిటీ ఎన్నిక ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుడిగా సయ్యద్ సమాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా షేక్ జాని,కోశాధికారిగా ఎస్ డి ఖాజా పాషా,కార్యవర్గ సభ్యులుగా ఎం డి దీన్ మహ్మద్,ఎం డి హాజీ బాషా,సయ్యద్ పాష ,ఎస్ డి వాజిద్,రాయాన్ ఖాన్,ఎం డి నెలియాజ్,షేక్ దీన్ మహమ్మద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం అధ్యక్షుడు సయ్యద్ సమాద్ మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మస్జిద్ అభివృద్ధి కొరకు తనతోపాటు ఎన్నికైన కమిటీ ఆలోచనల మేరకు అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు

# చక్కని ఆరోగ్యం

## విశ్రాంతిగా చేసుకోవటానికి 20 నిమిషాల యోగా

“ యోగా అంటే ఒక కష్టమైన భంగిమ గురించి చెప్పడం కాదుబీ ఇది శరీరం మరియు మనస్సు యొక్క కష్టాన్ని అంతం చేసే భంగిమను ఆచరించడం. ఇది ప్రతి కష్టమైన పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మార్చుకోవడానికి మరియు ప్రతీ క్లిష్టమైన పరిస్థి నుండి మనకు విముక్తి కల్పించే ఒక సాధనం. యోగా అనేది ఆయా వ్యక్తులు తమలో తాము అంతర్గతంగా ధృడంగానూ మరియు ప్రశాంతతను అనుభూతిచెందేలా చేస్తుంది, అది ఎవరికి వారు అనుభూతి చెందేదిగా ఉంటుందని పర్సనల్ కేర్ ఆయుర్వేద ఉత్పత్తుల బ్రాండ్ అయిన హిందూస్థాన్ యూనీలీవర్ లో ఆయుర్వేద నిపుణుడైన లిడాక్టర్ మహేశ్, నమ్ముతారు. ప్రస్తుత తరుణంలో, రోజంతా డెస్క్ వద్దే కూర్చుని పనిచేయవలసిన అవసరం గల ఉద్యోగాల్లోని వ్యక్తులు చాలామంది తీవ్రమైన ఒత్తిడిని కలిగి ఉంటున్నారు. డాక్టర్ మహేష్ చెప్పినదాని ప్రకారం, దీని వల్ల వ్యక్తుల్లో, ఆందోళన, భుజాల పట్టివేయడం, వెన్నునొప్పి, మరియు మంట లాంటి మానసిక మరియు శారీరక అనారోగ్యాలు కలుగుతాయి. మీరు పనిలో ఒత్తిడిని అధిగమించడానికి, మెడ మరియు భుజాల నొప్పి నుండి ఉపశమనానికి మరియు మీ మనస్సు విశ్రాంతి కలిగించేలా సహాయపడే సాధారణ 20 నిమిషాల యోగ సన్నివేశాలు కొన్నింటిని దిగువున ఇస్తున్నాము. విశ్రాంతి సమయంలో ప్రతిరోజూ ( ముఖ్యంగా ఉదయం పూట) వీటిని సాధన చేయడం వలన ఒత్తిడి-సంబంధిత ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదాన్ని అమితంగా తగ్గించవచ్చు.

దశ 1: 5 నిమిషాలు - శరీరాన్ని సడలించే యోగ

సౌకర్యవంతమైన, అస్తవ్యస్తంగా లేని ప్రదేశాన్ని గుర్తించి, అక్కడ మీరు జాగ్ చేయవచ్చు. 2 నిమిషాలు నెమ్మదిగా జాగ్ చేయండి. తర్వాత 3 నిమిషాలు కాలి మీద నిలబడండి తరువాత, రెండు చేతుల వేళ్లు లాక్ చేసి వాటిని క్రిందికి సాగదీయండి

నెమ్మదిగా గాలి పీల్చుకోండి మరియు అరిచేతులను ముఖం వైపు వచ్చేలా లాక్ చేయబడిన వేళ్లను ఛాతీ స్థాయికి ఎత్తండి.¯మ్మదిగా ఊపిరి వదలండి మరియు అరచేతులు ఛాతీని కలుసుకొనేందుకు ఛాతీ వైపు వేరు వేరుగా వేళ్లను రొటేట్ చేయండి

మళ్ళీ గాలి పీల్చండి మరియు పరస్పరం చేతులు పైకి ఎత్తి కీళ్ళను పూర్తిగా పొడిగించండి. ఇప్పుడు చేతులు తిరిగి ప్రారంభ స్థానానికి తీసుకురండి

ఈ క్రమాన్ని 5 సార్లు పునరావ ృతం చేయండి (5 నిమిషాలు ప్రతి)

దశ 2: త్రికోణాసనం (త్రిభుజం పోజ్) - భుజం మరియు వెన్నునొప్పి నుండి విడుదల కలిగించే యోగా - 5 నిమిషాలు

నిటారుగా నిలబడండి, నెమ్మదిగా గాలి పీల్చుకోండి, మీ కాళ్లను 1 మీటర్ వరకు చాచండి. మీ కుడిపాదాన్ని 90 డిగ్రీల వద్ద ఉంచి మీ ఎడమ పాదాన్ని 45 డిగ్రీల వరకు బయటకు ఉంచండి. అదే సమ యంలో, మీ చేతులను సరళరేఖలో నేలకు సమాంతరంగా చాచండి

నెమ్మదిగా గాలి వదిలి, మీ శరీరాన్ని కుడి భాగానికి వంచండి, కుడి చేతి యొక్క కొనను కుడి కాలికి తాకించండి. ఎడమ చేతిని చాచి కుడి చేతి కుడిచేతి అరచేతి సమాంతరం చేయండి. మెడను సీలింగ్ వైపు తిప్పి మీ కళ్లు మీ ఎడమచేతి కొనలను చూసే దిశలోకి మారండి. ఈ భంగిమలో 1 నిమిషం అలాగే ఉండండిబీ మామూలుగా శ్వాస పీల్చి వదలండి. ఇప్పుడు ప్రారంభ స్థానానికి తిరిగి వచ్చి మీ చేతులకు విశ్రాంతి ఇవ్వండి. ఈ క్రమాన్ని పునరావ ృతం చేయండి, ఈసారి మీ శరీరాన్ని ఎడమ వైపునకు వంచండి

తర్వాత దీనిలోని అన్ని క్రమాలను 5 సార్లు పునరావ ృతం చేయండి.

దశ 3: పద్మాసనం - విశ్రాంతిని కలుగచేసి మరియు ఏకాగ్రతను పెంచే యోగ - 60 సెకనులు

నేలపై నిటారుగా కూర్చోండి

ఇప్పుడు, కుడి పాదాన్ని మీ ఎడమ తొడ మీద ఉంచండి. తరువాత, కుడి తొడపై ఎడమ పాదం ఉంచండి. వెన్నెముక నిటారుగాను మరియు పాదాలు సంబంధిత తుంటిని తాకేలా ఉన్నాయని నిర్ధారించుకోండి.

మీ కళ్ళు మూసుకుని, 1 నిమిషం పాటు ఈ స్థితిలో ఉండండి.

దశ 4: అర్ధ మత్స్యేంద్రాసనం - వెన్నెముక మరియు పక్క కండరాల బిరుసుతనం నుండి విముక్తి కలిగించే యోగ - 30 సెకన్లు

కాళ్ళను చాచి నేల మీద నిటారుగా కూర్చోండి. తరువాత, మీ ఎడమ కాలిని ఎడమ మడమను తాకేలా వంచండి. ఇప్పుడు, మీ కుడి కాలిని ఎత్తండి, ఎడమ మోకాలికి కుడి మోకాలిని ఒకచోటికి తెచ్చి, కుడికాలు ఎడమ కాలి మీద ఉంచండి

మీ మొండెమును నెమ్మదిగా మరియు పూర్తిగా కుడివైపునకు తిప్పండి మరియు మీ మెడను మీ కుడి భుజంవైపు స్థిరంగా ఉంచేలా కంటిచూపును కేంద్రీకరించండి. అదే సమయంలో, మీ వెనుక భాగంలో కుడి చేయి మరియు కుడి మోకాలిపై ఎడమ చేతిని ఉంచండి

నెమ్మదిగా శ్వాస పీల్చుకోండి. మీ వెన్నెముక నిలబడి ఉండేలా చూసుకోండి. ఈ భంగిమను 5 సెకన్ల పాటు చేయండి. ఇప్పుడు, నెమ్మదిగా శ్వాస వదలండి మరియు ప్రశాంతంగా అసలు స్థానానికి తిరిగి, ఎడమవైపునకు మీ మొండెం తిప్పండి

మళ్ళీ 5 సెకన్ల పాటు అలాగే కొనసాగండి. మొత్తం 30 సెకన్ల చొప్పున ఈ క్రమాన్ని (ఎడమ మరియు కుడి రెండు) 3 సార్లు తిరిగి చేయండి

దశ 5: పార్శ్వకోనాసనం- పక్క నొప్పి మరియు బిరుసుతనాన్ని తగ్గించే యోగ - 40 సెకనులు

అరచేతులు వెలుపలికి వచ్చేలా నేలపై నిటారుగా మౌంటెయిన్ భంగిమలో నిలవండి

నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండిబీ 3-4 అడుగుల దూరం వచ్చేలా మీ పాదాలను విడదీయండి. నేలను సమాంతరంగా అరచేతులు కిందివైపునకు వచ్చేలా చేతులు పైకి ఎత్తి, భుజాలు వెడల్పు చేయండి తరువాత, మీ ఎడమ పాదాన్ని ఎడమవైపునకు (లోపలికి) వైపుకి అదే సమయంలో కుడి కాలును ముందుకు చేయండి. మీ కుడి మోకాలిని వంచి, పైకప్పు వైపు మీ ఎడమ చేతి ఎత్తండి మరియు వీలైనంత వరకు మీ మొండెమును కుడివైపునకు వంచండి, కుడి మోకాలు చదరంగా ఏర్పడగా ఎడమ అరచేయి నేలపై ఉంచి 10 సెకన్ల పాటు ఈ భంగిమను ఆచరించండి. సాధారణ శ్వాసను కొనసాగించండి

నెమ్మదిగా శ్వాస వదులుతూ అసలు స్థానానికి తిరిగి వెళ్ళండి

ప్రత్యామ్నాయ దిశ వైపు ఈ భంగిమను మళ్లీ తిరిగి చేయండి. 10 సెకన్ల వరకు మళ్ళీ అలాగే ఉండండి

40 సెకన్ల చొప్పున ప్రతి దిశ వైపు ఈ క్రమాన్ని మరోసారి చేయండి

దశ 6: కపాలభాటి - శరీరాన్ని శుభ్రపరచడానికి మనసును ఒత్తిడి విముక్తం చేయడానికి యోగా - 40 సెకనులు

## ఏజింగ్‌ను అరికట్టేందుకు ఆనియన్ ఏ విధంగా తోడ్పడుతుందో తెలుసుకోండి



ఆనియన్ ని తీసుకోవడం చాలా మందికి ఇష్టమే. ప్రతి రోజూ ఆనియన్ ను ఎదో ఒక రూపంలో తీసుకుంటూ ఉంటాము. ఆనియన్ లో మానవశరీరానికి అవసరమైన ముఖ్య మినిరల్స్ తో పాటు విటమిన్స్ లభిస్తాయి. ఇవి శరీరంలోని ఇమ్యూనిటీని పెంపొందించేందుకు తోడ్పడతాయి. అలాగే, ఆనియన్ డైజెషన్ ప్రాసెస్ ను మెరుగుపరచడానికి అలాగే చర్మంలో చైతన్యం నింపడానికి తోడ్పడుతుంది. ఆనియన్ ద్వారా కలిగే ఈ బెనిఫిట్స్ గురించి మనందరికీ తెలిసిందే. అయితే, చర్మాన్ని కాంతివంతంగా మార్చి అందంగా తయారుచేసేందుకు ఆనియన్ తోడ్పడుతుందని మీకు తెలుసా? ఆనియన్ లో లభించే విటమిన్ ఏ అనేది చర్మానికి పోషణని అందిస్తుంది. ఇది చర్మంలోని ఎలాస్టిసిటీను నిలిపి ఉంచేందుకు తోడ్పడుతుంది. కొలాజెన్ ఉత్పత్తిని పెంపొందించి ఈ విధంగా సహాయపడుతుంది. ఆనియన్ లో లభించే విటమిన్ ఈ చర్మాన్ని సంరక్షించేందుకు తోడ్పడుతుంది. ఫ్రీ రాడికల్ బలహీనతపై పోరాటం జరపడానికి, చర్మంపై హానికర సూర్యకిరణాల ప్రభావం ఉండకుండా రక్షించేందుకు, ముడతలను అరికట్టేందుకు ఆనియన్ తోడ్పడుతుంది. ఏ, సీ మరియు ఈ విటమిన్స్ ను ఆనియన్స్ నుంచి సమృద్ధిగా పొందవచ్చు. అంటే, కాస్తంత ఆనియన్ ను తీసుకుంటే శరీరానికి అవసరమైన మల్టీవిటమిన్ డోసేజ్ అందుతుందని అర్థం. తద్వారా, చర్మం ఆరోగ్యకరంగా అలాగే కాంతివంతంగా ఉంటుంది. ముడతలు, మొటిమల సమస్యలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు కొన్ని సమర్థవంతమైన ఫేస్ ప్యాక్స్ ను ప్రయత్నించవచ్చు. ఇక్కడ వివరించబడిన ఆనియన్ ఫేస్ ప్యాక్స్ ద్వారా చర్మం కోమలంగా అలాగే ప్రకాశవంతంగా మారుతుంది.

ఏజింగ్ ను అరికట్టేందుకు:ఆనియన్స్ లో లభించే విటమిన్లు బ్లడ్ సర్క్యులేషన్ ను పెంపొందించి ముడతల సమస్యను తొలగిస్తాయి.

ఎలా వాడాలి:ఆనియన్ ను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. వీటిని బ్లెండ్ చేసి జ్యూస్ ను సేకరించాలి. ఒక కాటన్ బాల్ ని అందులో ముంచి దాంతో ఆనియన్ జ్యూస్ ను ముఖంపై అలాగే మెడపై అప్లై చేయాలి. ఇలా 15 నుంచి 20 నిమిషాలపాటు ఉండనిచ్చి ఆ తరువాత ప్లెయిన్ వాటర్ తో వాష్ చేయాలి. వారానికి రెండు లేదా మూడు సార్లు ఈ పద్ధతిని రిపీట్ చేస్తే మెరుగైన ఫలితాలను త్వరగా గమనించగలుగుతారు.

నిగారింపుని పెంచేందుకు:

ఆనియన్ లో లభించే విటమిన్లు చర్మాన్ని చైతన్యపరిచేందుకు, అలాగే ప్రకాశవంతంగా మార్చేందుకు తోడ్పడతాయి. చర్మంపై డల్ నెస్ అలాగే స్ట్రెస్ ఛాయలు కనపడకుండా చేస్తాయి. ఈ హోమ్ రెమెడీతో ప్రకాశవంతమైన చర్మాన్ని ఇట్టే పొందవచ్చు.

కావలసిన పదార్థాలు: ఒక ఆనియన్, ఒక కప్పుడు నీళ్లు,

ఎలా వాడాలి: ఆనియన్స్ ను చిన్న చిన్న ముక్కలుగా తరుగుకుని వాటిని మ్యాష్ చేసి ఒక పేస్ట్ ను తయారుచేసుకోండి. ఈ పేస్ట్ ను ముఖంపై అప్లై చేసి 15 నిమిషాల వరకు అలాగే ఉండనివ్వండి. ఆ తరువాత చల్లటి నీటితో శుభ్రపరుచుకోండి. మొదటి యూజ్ తరువాతే మీరు గుర్తించదగిన మార్పును గమనించగలుగుతారు.

చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు

ఈ నేచురల్ ఫేస్ ప్యాక్ అనేది చర్మంపైన డార్క్ స్పాట్స్ ని తొలగించడానికి తోడ్పడుతుంది. అలాగే, బ్లేమిషెస్ ను కూడా నిర్మూలిస్తుంది. తద్వారా, డల్ స్కిన్ ను ప్రకాశవంతంగా మారుస్తుంది. ఈ బ్రైటెనింగ్ ఫేస్ మాస్క్ ను వారానికి ఒకసారి వాడితే మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందుకోసం, బాగా పండిన ఆనియన్ కావాలి. తొక్కను తొలగించి ఆనియన్ ను చిన్న చిన్న ముక్కలుగా తరగండి. వీటిని బ్లెండర్ లో ఉంచి పేస్ట్ ను తయారుచేయండి. మూడు టీస్పూన్ల పెరుగును ఈ పేస్ట్ లోకి జోడించి బాగా కలపండి. ఈ దట్టమైన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పదిహేను నిమిషాలపాటు అలాగే ఉండనివ్వండి. ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో శుభ్రపరచండి.

మొటిమలను అరికట్టేందుకు: కావలసిన పదార్థాలు

ఎలా వాడాలి: ఒక ఆనియన్ ను చిన్న చిన్న ముక్కలుగా తరుగుకోవాలి. ఆ తరువాత, మ్యాష్ చేసి పేస్ట్ ను తయారుచేసుకోండి. అందులో, ఒక స్పూన్ తేనెను అలాగే ఒక స్పూన్ నిమ్మరసాన్ని కలపండి. వీటిని బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖంపై అలాగే ప్రభావిత ప్రాంతంపై అప్లై చేయండి. ఇరవై నిమిషాలపాటు అలాగే ఉండనివ్వండి. చల్లటి నీటితో శుభ్రపరచండి.

## 6 ఆయుర్వేద చిట్కాలు



మనలో చాలామంది ప్రతి ఉదయం మరియు రోజులో పలుమార్లు కాఫీ లేదా టీ తాగడానికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, మనలో కొందరు వారి దంతాలను బ్రష్ చేసుకోవడానికి, మంచం దిగడానికి ముందే కాఫీ టీలను తాగడానికి ఇష్టపడుతుంటారు! దురదృష్టవశాత్తు, ఈ అలవాటు పళ్ళమీద అవాంఛనీయ గోధుమ రంగు మచ్చలు ఏర్పడటానికి దారితీస్తుంది, ఆ తరువాత అది బ్యాక్టీరియా కారక దంత క్షయం కలుగుతుంది. మీ చిరునవ్వు గురించి మీకు తక్కువగా నమ్మకం కలిగించడంతో పాటు ఆ మరకలు మీ పండ్ల ఆరోగ్యం మరియు చిగుళ్ల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. టీ, కాఫీ మరకల అవశేషాలపై ఆధారపడిన బ్యాక్టీరియా మీ నోటిలో అభివ ృద్ధి చెందడం వల్ల త్వరితంగా లేదా ఆలస్యంగా అయినా మీకు దంతక్షయం, చిగుళ్ల యొక్క మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేయవచ్చు. దానికితోడు, బ్యాక్టీరియా అధోకరణం చెడు శ్వాసను కలిగించేదిగా ఉంటుంది, ఈ చెడుశ్వాసను మనలో ఎవరూ కోరుకోరు.


దీనికి కాఫీ %ఁ% టీలను మానేయడమే పరిష్కారమా?

కాఫీ లేదా టీ మన ఆరోగ్యానికి హానికరం కాదని మీకు తెలుసా, వాస్తవానికి ఇవి మన శ్రేయస్సు కోసం ఉపయోగకరమని మీకు తెలుసా?

కాబట్టి, దంత వైద్యం కోసం ఖరీదైన క్లినిక్ వద్ద ఖరీదైన అపాయింట్‌మెంట్ తీసుకోవాలా? లేదా మరింత సంపూర్ణమైనదానిని ప్రయత్నించాలా? మనలో చాలామందికి, సమాధానం ఎల్లప్పుడూ ఎక్కువ సంపూర్ణమైనదిగా ఉంటుంది, ఎందుకంటే అంతర్లీనంగా మనమందరం దుష్ప్రభావాలు కలుగచేయని సహజసిద్ధ నివారణలను ఇష్టపడతాము. పండ్లనుండి కాఫీ మరియు టీ మచ్చలను వదిలించుకోవడంలో సాయపడే కొన్ని ఆయుర్వేద చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. వీటి వల్ల మరకలు పోవడమే కాకుండా నోటి సంరక్షణను రెట్టింపు చేయగలవు.

1: మీ వినియోగాన్ని తగ్గించండి
2: మీ పానీయల మధ్య విరామాన్ని పెంచండి
3: పూర్తిగా మీ నోటిని శుభ్రం చేసుకోండి
4: మీ పళ్లను రోజుకు రెండుసార్లు బ్రష్ చేయండి
5: ఆయుర్వేదిక్ టూత్ పేస్టులను ఉపయోగించండి

## వేసవిలోనూ డెంగీ వస్తుంది.. చచ్చిపోతారు.. జాగ్రత్తగా ఉండండి




ప్రాణం ఎప్పుడు పోతుందో ఎవ్వరూ చెప్పలేరు. ఇదరకు ఒక దోమ కుడితే చచ్చిపోయే అవకాశం ఉంది. అపరిశుభ్రత వాతావరణం [illegible] దోమలు [illegible] డెంగ్యూ ప్రబలుతూ ఉంటుంది. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా [illegible] పాటు జ్వరం తగ్గకుంటే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. వేసవిలో [illegible] నే అంటున్నారు డాక్టర్లు. డెంగ్యూవ్యాధి విస్తరిస్తుంది: ప్రధానంగా పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్లే డెంగ్యూవ్యాధి



విస్తరిస్తుంది. అందువల్ల తప్పని సరిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కచ్చితంగా వారంలో రెండు, మూడు రోజులు డ్రైడే పాటించాలి. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.వైద్యుడిని సంప్రదించాలి: వారం పది రోజుల పాటు జ్వరం ఉండడం, రెండు, మూడు రోజులకోసారి తగ్గుతూ వస్తుండడం లాంటి లక్షణాలు కనిస్తే వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిని సంప్రదించాలి. ఐడీఎస్‌పీ సిబ్బంది రక్తనమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారు. లక్షణాలని బట్టి చికిత్స: కొంత మంది డెంగీ తీవ్రమై చనిపోతూ ఉంటారు. దీని నివారణకు వైద్యులు చాలా సలహాలు ఇస్తూనే ఉన్నారు. ఎందుకంటే డెంగీ వస్తే ప్రత్యేకమైన మందులు లేవు. లక్షణాలని బట్టి చికిత్స అందించాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వేసవిలోనూ అపరిశుభ్ర పరిసరలాల్లో ఉండే దోమలు కుట్టడం వలన డెంగీ జ్వరం వ్యాప్తిస్తుంది. తలనొప్పి, ఒళ్లునొప్పులు:డెంగీ లక్షణాలు ఈ విధంగా ఉంటాయి. విపరీతమైన జ్వరం వస్తుంది. చలి, తీవ్రమైన తల నొప్పి, ఒళ్లునొప్పులు వస్తాయి. శరీరంపై దద్దుర్లు వస్తాయి. విపరీతమైన దాహం వేస్తుంది. నోరు ఎక్కువగా ఆరిపోతుంది. వాంతులు అవుతాయి. కళ్లలో నొప్పి వస్తుంది. మాత్రలు వాడకూడదు:ఇక డెంగీ జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల దగ్గరకు వెళ్లాలి. పరీక్షలు చేయించకుండా మామూలు జ్వరానికి వాడే యాస్ప్రిన్, బ్రఊఫిన్ మాత్రలు వాడకూడదు. జ్వరం వచ్చిన వెంటనే చల్లని నీళ్లతో శరీరాన్ని ఒక గుడ్డతో బాగా తుడవాలి. ఎక్కువగా జ్వరం వచ్చిన వారిని చల్లని ప్రదేశంలో పడుకోబెట్టాలి. అలాగే జ్వరం నుండి ఉపశమనం కొరకు పారాసెట్మాల్ మాత్రను మాత్రమే వెయ్యాలి. ప్లేట్ లెట్స్ తగ్గుతాయి: డెంగీ రావడం వలన శరీరంలో ప్లేట్ లెట్స్ తగ్గుతాయి. ఇలా తగ్గడం వలన రక్తం గడ్డకట్టి ఆగిపోతుంది. ఇలాంటి సమయంలో నొప్పుల ఎక్కువగా ఉన్నాయి అని ఎన్ఎస్ ఏఐడి ఉన్న మాత్రలు వాడకూడదు. ఒకవేళ ప్లేట్ లెట్స్ తగ్గిపోయినప్పుడు వైద్యుల సలహా మేరకు మాత్రమే ప్లేట్ లెట్స్ ఎక్కించాలి. బొప్పాయి ఆకు: డెంగీ వచ్చినప్పుడు పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉన్న ద్రవాలను రోగికి ఇవ్వాలి.క్యారెట్ జ్యూస్, చీనీ రసం, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగించాలి. బొప్పాయి ఆకును తుంచి బాగా కడిగి వాటిని కలకండతో కలిపి కొన్ని నీళ్లు పోసి మిక్సీ లో రుబ్బాలి. తరవాత వచ్చిన మిశ్రమాన్ని వడగట్టి గంటకో గ్లాస్ చొప్పున బాధితునికి తాగించాలి. ఇలా చేయడం వలన రోగి తొందరగా కోలుకోవడమే కాదు డెంగీ లక్షణాలు పూర్తిగా మాయం అవుతాయి. డెంగ్యూ కేసులు: ప్రస్తుతం పలుచోట్ల డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. డెంగీ రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు ఎడిస్ దోమ కాటు వల్ల వస్తాయి. ఈ దోమలు ఎక్కువగా పగటిపూట కుడతాయి. ఈజిప్ట్ జాతికి చెందిన టైగర్ దోమ వల్ల డెంగీ వస్తూ ఉంటుంది. దోమ కుట్టిన ఐదు..ఎనిమిది రోజుల తరువాత వ్యాధి లక్షణాలు కనిపిస్తుంటాయి. డెంగీ దోమలు పరిసరప్రాంతంలోకి రావు టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డ్రమ్ములు, బోండాల్లో నీరు నిల్వ ఉంటే, అందు లో వృద్ధిచెందుతాయి. పరిసర ప్రాంతాల్లోని మురుగు కాలువల్లో నూ దోమలు పెరుగుతాయి.పరిసరాలను పరిశుభ్రముగ ఉంచుకొని ముఖ్యంగా దోమలు రాకుండా నివారించాలి. కాయిల్స్, లిక్విడ్ లాంటివి వాడాలి. దోమ తెరలను వాడితే ఇంకా మంచింది. నిమ్మకాయను రెండు భాగాలుగా కోసి ఒక్కొక్క భాగంలో 10-15 లవంగాలు అందులో గుచ్చాలి. దీని వలన డెంగీ దోమలు ఆ పరిసరప్రాంతంలోకి రావు.



# సినిమా





## ప్రభాస్ హీరోయిన్‌ను పట్టేసిన సిద్దు?

సిద్దు జొన్నలగడ్డ.. గత కొంతకాలం నుంచి టాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగిపోతున్న పేరు. బిజెపిలో అనే సినిమాను తీసి సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు సిద్ధ జొన్నలగడ్డ.అప్పటివరకు మిగతా హీరోల సినిమాలలో చిన్నచితక పాత్రలు మాత్రమే చేసుకుంటూ వచ్చిన సిద్దు.. ఇక డీజే టిల్లు మూవీతో క్రేజీ హీరోగా మారిపోయాడు. యూత్ అందరిలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు అని చెప్పాలి. అయితే తనకు కలిసి వచ్చిన డీజే టిల్లు సినిమాకి సీక్వెల్ తీసి మరోసారి బ్లాక్ బస్టర్ కొట్టాడు. టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో 100 కోట్ల వసూళ్లు సాధించిన హీరోగా మారిపోయాడు సిద్దు జొన్నలగడ్డ. ఇక ఇటీవల విడుదలైన టిల్లు స్క్వేర్ అనే సినిమాలో సిద్దు జొన్నలగడ్డ సరసన అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్గా నటించింది. ఏకంగా బోల్డ్ పాత్రల్లో కూడా అద్భుతంగా నటించి ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. అయితే ఇప్పుడు టిల్లు స్క్వేర్ సినిమా కూడా సూపర్ హిట్ కావడంతో ఇక టిల్లు క్యూబ్ అనే మూవీ తీసేందుకు రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమాపై కూడా భారీ రేంజ్ లోనే అంచనాలు ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో ఎవరు హీరోయిన్ గా సెలెక్ట్ అవుతారు అన్నది హాట్ టాపిక్ గా మారిపోయింది. అయితే టిల్లు క్యూబ్ మూవీ కోసం అటు సిద్దు జొన్నలగడ్డ ఒక స్టార్ హీరోయిన్ పట్టేశాడు అనేది తెలుస్తుంది. టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, తారక్, ప్రభాస్ లాంటి టాప్ హీరోలతో నటించిన పూజ ఇక సిద్దు జొన్నలగడ్డ సరసన టిల్లు క్యూబ్ మూవీలో నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ విషయంపై ఇప్పటికే చర్చలు జరపగా.. పూజ ఓకే చెప్పేసిందట. త్వరలోనే ఈ విషయంపై అఫీషియల్ ప్రకటన కూడా రాబోతుంది అన్నది తెలుస్తుంది.



## నా బాడీ సూపర్ డీలక్స్

### 'యేవమ్' నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల

యువ నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై 'యేవమ్' అనే సినిమా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. చాందిని చౌదరి ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తుండగా.. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. "ఆడపిల్లనే! ఐతే ఏంటంట?" అంటూ పోలీసుగా సీరియస్ లుక్‌లో చాందిని ఉండగా.. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా చాందిని పాత్ర ఈ చిత్రంలో కనిపించనుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మరో కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. నా బాడీ సూపర్ డీలక్స్ అంటూ ఈ పోస్టర్ ఉండగా.. హారిక అనే బోల్డ్ పాత్రలో అషు రెడ్డి నటించబోతున్నట్లు తెలుస్తుంది. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌క్స్ ఎస్వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజానా అదుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



## రాజమౌళి - మహేష్ సినిమా సెట్స్ పైకి వెళ్ళేది అప్పుడే!



దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో తెలుగు సినిమా రేంజ్‌ను హాలీవుడ్ వరకు తీసుకెళ్లాడు. ఇక ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత రాజమౌళి సినిమా ఎప్పుడు ఉంటుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరో మహేశ్‌బాబుతో సినిమా చేయనున్నట్లు రాజమౌళి ప్రకటించాడు. ఎస్ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌పై సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు నిర్మాత కె.ఎల్.నారాయణ. ఈ మూవీ షూటింగ్‌పై కె.ఎల్.నారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. గత కొన్ని నెలలుగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లు జరిగితే ఆగస్టు లేదా సెప్టెంబరులో షూటింగ్ మొదలు కావొచ్చు. ఈ సినిమా స్టోరీ చాలా బాగుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. కానీ ఎంత అవసరమైన పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం అంటూ నిర్మాత కె.ఎల్.నారాయణ చెప్పుకొచ్చారు. ఇక ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు వి.విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తుండగా.. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం, పి.ఎస్.వినోద్ సినిమాటోగ్రఫీ.. వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్‌గా ఆర్.సి.కమల్ కణ్ణన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా మోహన్ బింగి, ఎడిటర్‌గా తమ్మిరాజు, కాస్ట్యూమ్ డిజైనర్ %డ% స్టైలిస్ట్‌గా రమా రాజమౌళి పని చేయనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వచ్చే నెలలో మూవీ కూడా లాంచ్ అవ్వనున్నట్లు తెలుస్తుంది. ఇండోనేషియాకు చెందిన హీరోయిన్ చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయని సమాచారం.

## ఆ మూవీ చూశాక ఆ పని చేయడం ఆపేసా

మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ నటిమని మిల్కీ బ్యూటీతమన్నా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన హ్యాపీ డేస్మూవీ తో అద్భుతమైన విజయాన్ని అందుకొని తెలుగు సినీ పరిశ్రమలో సూపర్ క్రేజ్ ను సంపాదించుకుంది. ఇక ఆ తర్వాత నుండి ఈమెకు వరుసగా టాలీవుడ్ ఇండస్ట్రీ లో క్రేజీ సినిమా అవకాశాలు దక్కాయి. అందులో భాగంగా టాలీవుడ్ ఇండస్ట్రీ లో ఉన్న దాదాపు అందరూ స్టార్ హీరోల సరసన నటించిన తమన్నా ఇప్పటికీ కూడా తెలుగు లో మంచి గుర్తింపు కలిగిన హీరోయిన్ గా కెరియర్ ను ముందుకు సాగిస్తుంది. ఇకపోతే తాజాగా ఈ బ్యూటీ తమిళ్ లో రూపొందిన "అరుణ్మనై 4" అనే సినిమాలో కీలక పాత్రలో నటించింది ఈ మూవీ మే 3 వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా తమిళ్ తో పాటు తెలుగు లో కూడా విడుదల కానుంది. తెలుగు లో ఈ సినిమా "బాక్" అనే టైటిల్ తో విడుదల కానుంది. ఈ మూవీ తెలుగు వర్షన్ ను కూడా మే 3 వ తేదీనే రిలీజ్ కానుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో తమన్నా వరుస ఇంటర్వ్యూ లలో పాల్గొంటూ ఈ సినిమాను ప్రమోట్ చేస్తుంది. అందులో భాగంగా తాజాగా ఈ బ్యూటీ ఇంటర్వ్యూ లో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూ లో భాగంగా తమన్నా ఓ సినిమా చూశాక తనకున్న ఒక అలవాటును పూర్తిగా మానేసినట్లు చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ... హాలీవుడ్సినిమాహౌస్ ఆఫ్ వ్యాక్స్ తో చూశాక చర్మం పై రోమాలను తొలగించడం పూర్తిగా మానేశాను అని చెప్పింది. ఆ సినిమాలో వ్యాక్స్ తో పలు రకాలుగా చంపేస్తారు అని , ఆ మూవీ తర్వాత నుండి చర్మంపై రోమాలను తొలగించడం మానివేసినట్లు మిల్కీ బ్యూటీ తాజా ఇంటర్వ్యూ లో భాగంగా చెప్పింది.

## 100వ సినిమా కోసం నాగార్జున రిస్క్ చేస్తున్నాడా?



అక్కినేని నట వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన నాగార్జున ప్రస్తుతం ఇండస్ట్రీలో టాప్ హీరోగా కొనసాగుతున్నాడు. అయితే కెరీర్ మొదట్లో కొన్ని స్ట్రగుల్స్ ఎదుర్కొన్నప్పటికీ నాగార్జున వాటన్నింటిని దాటుకొని తనలో ఉన్న నటుడిని బయటకి తీస్తూ సూపర్ సక్సెస్ లను అందుకున్నాడు.ఇక అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన ఒక్కసారి కూడా వెనుతిరిగి చూడకుండా వరుస సినిమాలను చేస్తూ ముందుకు దూసుకెళు _న్నాడు. మరి ఇలాంటి క్రమంలో ఆయన చేస్తున్న సినిమాలు మంచి విజయాలను సాధిస్తాయా లేదా అనే విషయం లో కూడా ఆయన అభిమానుల్లో పలు రకాల ప్రశ్నలైతే మెదులుతున్నాయి. ఎందుకంటే రీసెంట్ గా ఆయన 'నా సామి రంగా' అనే సినిమాతో సంక్రాంతి కానుక గా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అయితే ఈ సినిమా అనుకున్న రేంజ్ లో సక్సెస్ సాధించలేదు. ఇప్పుడు నాగార్జున తన వందో సినిమా ఎవరితో చేయాలనే దానిమీద చాలా కసరత్తులైతే చేస్తున్నాడు. ఇక దాదాపు సంవత్సరం నుంచి తన వందో సినిమా దర్శకుడి కోసం వెతుకుతూనే ఉన్నాడు. ఇక కొంత మంది దర్శకుల పేర్లు తెర పైకి వచ్చినప్పటికీ ఎప్పటికప్పుడు మళ్ళీ అందరూ కూడా కనుమరుగై పోతున్నారు. ఇక మొత్తానికైతే ఇప్పుడు ఆయన వందో సినిమా కోసం ఒక కొత్త దర్శకుడికి అవకాశం ఇవ్వబోతున్నట్టుగా తెలుస్తుంది. ఎందుకంటే ఆయన చెప్పిన కాన్సెప్ట్ నచ్చి ఒక తన వందో సినిమాను ఆయన చేతుల్లో పెడుతున్నాడట.

# హైదరాబాద్‌లో హోరా.. హోరీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మజ్లిస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం నామ మాత్రంగా ప్రచారం చేస్తుంది.లోక్ సభ ఎన్నికల( నేపథ్యంలో అభ్యర్థుల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. విమర్శలకు ప్రతి విమర్శలు, సవాళ్లకు ప్రతి సవాళ్లతో ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కుతుంది. అయితే ఈ పరిస్థితి ప్రస్తుతం హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఎక్కువగా కనిపిస్తుంది. సాధారణంగా హైదరాబాద్ సెగ్మెంట్ లో మజ్లిస్ డామినేషన్ ఏళ్లుగా కొనసాగుతుంది. కాగా ఎన్నికల సమయంలో ప్రతిసారీ ఇక్కడ ఎంఐఎం పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, హైదరాబాద్ లో అనేక సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని, మజ్లిస్ పార్టీకి ఓట్లు వేసినంత కాలం ఈ సమస్యలు ఈ ప్రాంత ప్రజలను ఇలానే పిడుస్తాయని ప్రత్యర్థి పార్టీల నేతలు ఆరోపిస్తుంటారు. కానీ ఈసారి ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్థులు గతానికి భిన్నంగా ప్రచారం చేస్తున్నారట. ఓ వైపు మజ్లిస్ పార్టీ పై విమర్శలు చేస్తునే.. మరోవైపు తాము గెలిస్తే హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారట.బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో దిగిన గడ్డం శ్రీనివాస్ యాదవ్, గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(ని కలిసి తనకు గోషామహల్ టికెట్ వచ్చేలా చూడాలని గడ్డం శ్రీనివాస్ యాదవ్ వేడుకున్నారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. అసదుద్దీన్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఫొటోలు కూడా సామాజిక మధ్యమాల్లో ఆ మధ్య చక్కర్లు కొట్టాయి. అయితే



ఇప్పుడు అవన్నీ మరిచి శ్రీనివాస్ యాదవ్ అసదుద్దీన్ పై ఒక రేంజ్ లో విరుచుకుపడుతున్నారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..... అసదుద్దీన్ ను బంగాళా ఖాతంలో పడేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇన్నాళ్లు హైదరాబాద్ ప్రాంతాన్ని శాసించిన మజ్లిస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఇటు బీజేపీ అభ్యర్థి కొంపల్లి మాధవి లతాపై సైతం అదే స్థాయిలో ఆరోపణలు చేశారు. మహమ్మారి కరోనాతో ప్రజలు కొట్టుమిట్టాడుతూ ఉంటే విరించి ఆస్పత్రి ప్రజల ప్రాణాలను పిండుకు తిందని, అలాంటి మాధవి లతా నీతి, ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటు మాధవి లతా కూడా మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. పాదయాత్రలతో ఆమె పాతబస్తీని చుట్టేస్తున్నారు. ఆశ్చర్యంగా ఇటు హిందువులతో పాటు అటు ముస్లిం ఓటర్లకు కూడా దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ సెగ్మెంట్ లో ఇంకా సైలెంట్ మోడ్ లోనే ఉంది. ప్రత్యర్థులు కనీసం కాంగ్రెస్ పార్టీని ఇక్కడ పరిగణనలోకి కూడా తీసుకోవడం లేదు. ఇప్పటి వరకైతే బీజేపీ, ఎంఐఎం, బీఆర్ఎస్ మధ్య మాత్రమే హోరాహోరీ పోటీ నడుస్తుందని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వలీహుళ సమీర్ పేరును అధిష్టానం ఖరారు చేసినప్పటికీ ఆయన మాత్రం ఇంకా ప్రచారం ప్రారంభించలేదు. ఏది ఏమైనప్పటికీ హాట్ సెగ్మెంట్ గా మారిన హైదరాబాద్ లోక్ సభ స్థానంలో ఈసారి ఎవరు గెలుస్తారో వేచి చూడాలి.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కోసం... క్యూ కడుతున్నారు

**వరంగల్ :** ఓ వైపు పార్లమెంట్ ఎన్నికల హడావుడి నడుస్తుండగానే.. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ రిలీజ్ కావడంతో పార్టీలు అభ్యర్థుల ఎంపిక పై కసరత్తు చేస్తున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇప్పటికే కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పేరును ఖరారు చేయగా.. సిట్టింగ్ స్థానం కోసం బీఆర్ఎస్ లో టికెట్‌కు పోటీ నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగుల రాకేశ్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ హామీ ఇచ్చి ఆయనను బీజేపీ నుంచి గులాబీ పార్టీలో చేర్చుకోగా.. ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ అయిన తరువాత పలువురు ఉద్యమ కారుల పేర్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపు తుందోననే చర్చ జరుగుతోంది.అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బీజేపీ రాష్ట్ర అధికారిగా పని చేసిన ఏనుగుల రాకేశ్ రెడ్డి.. తనకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో ఆయన ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు.విద్యావంతుడు, వాక్చాతుర్యం కలిగిన నాయకుడు కావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కీలక నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో రాకేశ్ రెడ్డి గులాబీ పార్టీ వైపు అడుగులు వేశారు. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ హామీ ఇచ్చి.. రాకేశ్ రెడ్డిని పార్టీలో చేర్చుకున్నారు. ఇదిలాఉంటే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో ఎన్నికల కమిషన్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్ చేయగా గతంలో కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాకేశ్ రెడ్డి తనకే టికెట్ దక్కుతుందనే ఆశలో ఉన్నారు.వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల స్థానంపై రాకేశ్ రెడ్డి ఆశలు పెట్టుకోగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్యూ కడుతున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ సర్కారులో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా పని చేసిన కె.వాసుదేవారెడ్డి ఎమ్మెల్సీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటి నుంచే గ్రాడ్యుయేట్లకు



దగ్గరయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సపోర్టుతో ఆయన గులాబీ పార్టీ అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. మరోవైపు మాస్టర్ జీ విద్యాసంస్థల అధినేత, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పేరు కూడా తెరమీదకు వచ్చింది.మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అనుచరుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పేరున్న సుందర్ రాజ్ యాదవ్ ఈసారి గ్రాడ్యుయేట్ టికెట్ ఆశిస్తున్నారు. ఆయన విద్యాసంస్థలకు చెందిన గ్రాడ్యుయేట్లు, అధ్యాపకుల యూనియన్లు ఆయనకు మద్దతు ఇస్తారనే ఉద్దేశంతో ఆయన పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.ఉద్యమకారుడిగా సుందర్‌రాజు మూడు ఉమ్మడి జిల్లాల్లోని వివిధ కాలేజీలు, విద్యాసంస్థల యజమాన్యాలతో సత్సంబధాలు కూడా కలిసి వస్తాయని భావిస్తున్నారు. ఈ ఇద్దరితో పాటు ముఖ్యంగా సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఉద్యమకారుడిగా, సీనియర్ జర్నలిస్టుగా వరంగల్, ఖమ్మం, నల్గొండ మూడు ఉమ్మడి జిల్లాల్లో మంచి పట్టుండటంతో ఆయన బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు పల్లె రవికుమార్కు హామీ ఇచ్చినట్లు తెలిసింది.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గట్టిపోటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న.. ఈసారి అధికార కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తుండటంతో సత్తా ఉన్న నాయకుడినే బరిలో దింపాలని గులాబీ పార్టీ ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు జిల్లాల్లో మల్లన్నను ఢీకొట్టే నాయకుడెవరనే చర్చ జరుగుతుండగా.. ఇప్పటికే గులాబీ పార్టీ కసరత్తు మొదలుపెట్టింది.పార్టీ ముఖ్యనేతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, వినయ్ భాస్కర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతర నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థిని ప్రకటించే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఎంపీ ఎన్నికల కోసం ఎదురీదుతున్న బీఆర్ఎస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపైనా గట్టిగానే గురి పెట్టింది. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని, పార్టీ నేతలు చెబుతుండగా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఎవరి వైపు మొగ్గుచూపుతారోనని ఆ పార్టీ నేతల్లో టెన్షన్ నెలకొంది.

# ఆంధ్రకు 3 వేల బస్సులు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. వాటితో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహిస్తున్నారు. ఏడు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. జూన్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు. ఏపీకి సంబంధించి మే 13న పోలింగ్ జరగనుంది. దక్షిణాది రాష్ట్రాల్లో అందరి దృష్టి ఏపీ పైనే ఉంది. సాధారణంగా ఎంపీ ఎన్నికల కంటే అసెంబ్లీకి ఎక్కువ మంది ప్రాధాన్యమిస్తారు. ఎక్కడ ఉన్నా ఓటు వేసేందుకు స్వరాష్ట్రానికి వస్తారు.సొంత గ్రామానికి వెళ్లి ఓటు వేసేందుకు ఇష్టపడతారు.అయితే వలస ఓటర్లను రప్పించేందుకు అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో? స్వగ్రామాలు చేరుకోవడం చాలా ఈజీ అవుతుంది. ఏపీ నుంచి ప్రజలు ఎక్కువగా వలస పోతుంటారు.ఉద్యోగ ఉపాధి కోసం హైదరాబాద్,బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళుతుంటారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నుంచి వలస బాట అధికం. అటువంటి వారు ఎన్నికల సమయంలో స్వగ్రామాలకు వెళ్లడం జరుగుతుంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ వలస ఓటర్ల తరలింపు అధికంగా జరిగేది. కానీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వలస ఓటర్లను తెప్పించేందుకు రకరకాల ప్రయత్నాలు ముందుగానే జరుగుతున్నాయి. ఆరోజు దాదాపు 3000 బస్సులు ఏపీకి రానున్నట్లు తెలుస్తోంది. రాను పోను ఖర్చులతో పాటు భోజనం, ఇతరత్రా ఖర్చులు పెట్టేందుకు రాజకీయ పార్టీలు సిద్ధపడుతున్నాయి.ఒక్క హైదరాబాదు



నుంచి దాదాపు 2000 బస్సులు బుక్ అయినట్లు తెలుస్తోంది. అవి హైదరాబాదులో 11వ తేదీన బయలుదేరుతాయి. ఆ మరుసటి రోజున వలస ఓటర్లు స్వగ్రామాలకు చేరుకోనున్నారు. ఓటు వేసిన తర్వాత 13వ తేదీ సాయంత్రం తిరిగి ఆ బస్సులు బయలుదేరనున్నాయి. అయితే ఈ వలస ఓటర్లను తరలించేందుకు అన్ని పార్టీలు ప్రత్యేకంగా కొందరు మనుషులను నియమించుకున్నారు. వారే వలస ఓటర్లవివరాల సేకరణ, ఏయే ప్రాంతాల్లో ఉంటారు. వారిని ఎలా తరలించాలి. వంటి విషయాలన్నీ వారే చూసుకుంటారు. అయితే దాదాపు ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కంపెనీలకు చెందిన బస్సులు ఏపీ ఎన్నికలకు రానున్నట్లు తెలుస్తోంది.

## అంజన్నకు ఆస్తిని రాసేసిన తండ్రి

**మెదక్ :** టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందుతూ, రోజురోజుకూ ఓ మెట్టు ఎదుగుతున్నప్పటికీ.. మరోవైపు మానవ సంబంధాలు అంతకు మించి ప్రభావితం అవుతున్నాయి. బంధువులు, స్నేహితులను కాదు కదా, రక్త సంబంధం ఉన్న వారిని సైతం కొందరు పట్టించుకోవడం లేదు. పిల్లల కోసం తన జీవితం మొత్తం ధారపోస్తే, వాళ్లు మాత్రం తల్లిదండ్రుల్ని సరిగ్గా చూసుకోవట్లేదు. దీంతో మనస్తాపం చెందిన ఓ తండ్రి యావదాస్తిని తన కుమారులకు చెందకుండా దేవుడికి సమర్పించారు. తెలంగాణలో జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి.బాలయ్య అనే వ్యక్తి స్వస్థలం సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం అలీపూర్. అసలే వయసు మీద పడటంతో కొడుకులు తనను ప్రేమగా చూసుకుంటున్నారని, పట్టెడన్నం పెడతారని భావించారు. కానీ అలా జరగటం లేదు. ఎంతో ప్రయోజకులై తనను బాగా చూసుకుంటారని భావించిన తండ్రి బాలయ్యకు నిరాశే ఎదురైంది. తండ్రికి సరిగ్గా అన్నం పెట్టడానికి, బాగోగులు చూసుకోవడానికి నువ్వంటే నువ్వు అని కొడుకులు అంటున్నారు. ఆస్తిలో వాటాకు మాత్రం రెడీగా ఉంటున్నారు. తన కొడుకులు అన్నం పెట్టట్లేదని, సరిగా చూసుకోవట్లేదని మనస్థాపానికి బాలయ్య గురయ్యారు. దాంతో జీవితాంతం తాను కష్టపడి కొడుకుల కోసం సంపాదించిన తన యావదాస్తిని కొండగట్టు అంజన్నకు కానుకగా సమర్పించారు. మొదట తన నిర్ణయం ప్రకారం.. కొండగట్టు అంజన్న సన్నిధికి చేరుకున్నారు బాలయ్య. తన వెంట తీసుకొచ్చిన ఆస్తికి సంబంధించిన పత్రాలను కొండగట్టుదేవస్థానంలోని హుండీలో వేయానికి సిద్ధమయ్యారు. ఆలయం హుండీలో వేస్తే ఆ ఆస్తి పత్రాలు వేస్తే అంజన్నకి చెల్లదని చివరి నిమిషంలో పూజారులు చెప్పారు. దాంతో, తన ఆస్తిని కొండగట్టు అంజన్న పేరుతో పట్టా చేస్తానని బాలయ్య తెలిపారు. తన ఆస్తి మొత్తాన్ని కొండగట్టు అంజన్నకు అందాలంటే పట్టా చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన కోరారు

## అమెరికాకు ఇరగవరం సర్పంచ్ హేమ

**ఏలూరు :** అమెరికా ఐక్యరాజ్య సమితిలో నిర్వహించే గొప్ప సదస్సుకు ఏపీకి చెందిన ఓ గ్రామ సర్పంచ్ ఎన్నికయ్యారు. మే 3న నిర్వహిస్తున్న 57వ మకిషన్ ఆన్ పాపులేషన్ అండే డెవలప్ మెంట్ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో సీఎం జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. అలాగే సామాజిక సమీకరణాలు, మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నారు. ఈ క్రమంలోనే 2021 ఏప్రిల్?లో పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఒక మహిళకు అవకాశమిచ్చారు సీఎం జగన్. ఆమె ఎన్నికైన ప్రభుత్వ పనితీరును, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సఖ్యత, అభివృద్ధి గురించి వివరించేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఈమె పేరును సిఫార్సు చేసింది. దీంతో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో మే 3వ తేదీని నిర్వహిస్తున్న 57వ మకిషన్ ఆన్ పాపులేషన్ అండే డెవలప్ మెంట్ సదర్సులో పాల్గొనేందుకు హేమ కుమారికి ఈ అదృష్టం వరించింది. ఈ ఐదేళ్ల పాలనలో మన రాష్ట్రం నుంచి పలువురు ఈ ఐక్యరాజ్య సమితి వేదికపై ప్రసంగించేందుకు అవకాశాన్ని సంపాదించారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తమ గ్రామంలోని విద్య, వైద్యం, మౌళిక వసతులు, అభివృద్ధి గురించి వివరించేందుకు అవకాశం లభించగా, తాజాగా గ్రామ సర్పంచ్?కు ఈ అదృష్టం వరించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. న్యూయర్క్ నగరం యూఎన్ఓ ప్రధాన కార్యాలయంలో జరిగిన హైలెవల్ పొలిటికల్ ఫోర్ కార్యక్రమాంలో పాఠశాల విద్యార్థులకు అవకాశం లభించగా అమెరికా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ప్రసంగించే అవకాశం ఈ సర్పంచ్?కు లభించింది.ఆంధ్రప్రదేశ్ నుంచి సర్పంచ్ హేమ కుమారి, త్రిపుర నుంచి సెపాహిజాల జడ్పీ చైర్ పర్సన్ సుప్రియ దాస్‌దత్తా, రాజస్థాన్ నుంచి ఝుంజున్ జిల్లా లంబిఅహిర్ సర్పంచ్ నీరూ యాదవ్?లకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ ముగ్గురునీనివ భారత దేశంలోని స్థానిక సంస్థల ప్రభుత్వాల్లో మహిళల పాత్ర, మహిళా సాధికారతకు మార్గాలు, సాధించిన లక్ష్యల గురించి ప్రసంగించాల్సి ఉంటుంది. ఏపీ నుంచి ఎంపికైన సర్పంచ్ హేమ కుమారి 2022 లో కాకినాడ జేఎన్‌టీయూ నుంచి ఎంటెక్ పట్టా పొందారు. అలాగే ఐదేళ్ల పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ లెక్చరర్?గా పనిచేశారు. వీరంతా కేంద్ర పంచాయతీరాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, సహాయ కార్యదర్శి అలోక్ ప్రేమ్ కుమార్ లతో కలిసి భారత్ ప్యానల్ తరుపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గ్రామీణ స్థానిక సంస్థల ప్రభుత్వాల్లో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రపంచం దృష్టికి తీసుకువెళ్తారు. ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మూడు రాష్ట్రాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మాత్రమే ఐక్యరాజ్యసమితికి సిఫార్సు చేయడం విశేషం.

## తాటి చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి...



**ఎల్బీనగర్ మే 2 (స్వచ్ఛ తెలంగాణ ప్రతినిధి)** అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజు అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఇనాం గూడ గ్రామంలో ఉన్న బ్రిలియంట్ కాలేజ్ సమీపం లోని తాటిచెట్టు మీద ఉన్న తాటి ముంజలు తీసేందుకు ఇన్నాం గూడ నివాసి అయినటువంటి బండమీది నాగరాజు, తండ్రి వెంకన్న, వయస్సు: 29 సం" (స్వస్థలం చిన్న సూరారం గ్రామం, నల్గొండ జిల్లా) చెట్టు ఎక్కి తాటి ముంజలు కొడుతుండగా, ప్రమాదవ శాత్తూ తాటి చెట్టు మీద నుంచీ జారీ కింద పడ్డాడు, తల వెనక భాగంలో బలమైన రక్త గాయాలు అవ్వడంతో, అక్కడే వున్న అతని తండ్రి వెంకన్న, తమ్ముడు మహేశ్ అతనిని చికిత్స నిమిత్తము హయాత్ నగర్ లోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ డాక్టర్ పరిశీలించి అప్పటికే నాగరాజు చనిపోయినట్లుగా తెలిపారు. సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ ఐ రమేశ్ నాయక్, తన సిబ్బందితో పాటుగా సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి, అనంతరం ఆస్పత్రికి వెళ్ళి చనిపోయిన నాగరాజు యొక్క మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా జెనరల్ ఆసుపత్రికి పంపించి, మృతుని తమ్ముడు మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగింది అని తెలిపారు. మృతునికి భార్య యాదమ్మ మరియు ఒక కొడుకు, ఒక కూతురు సంతానం కలరు. మృతుడు మరియు తన తండ్రి మరియు తమ్ముడు సుమారుగా 2 సం.లు క్రితం స్వగ్రామం నుండి పనులు నిమిత్తం వచ్చి, ఇనాంగూడలో ఉంటున్నారని తెలిపారు.

## టెన్త్ సప్లిమెంటరీ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి జూన్ 13వ తేదీ వరకు తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు.తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజుల చెల్లింపుకు మే 16వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చు. విద్యార్థుల పరీక్ష ఫీజులను హెడ్‌మాస్టర్లు మే 17వ తేదీలోగా ట్రెజరీ కార్యాలయాల్లో జమ చేయాల్సి ఉంటుంది. మే 20వ తేదీ లోపు నామినల్ రోల్స్‌ను ప్రధానోపాధ్యాయులు డిఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. మే 22లోగా డిఈఓలు నామినల్ రోల్స్‌ను పరీక్షల డైరెక్టరేట్‌కు పంపించాల్సి ఉంటుంది.రూ.50 ఆలస్య రుసముతో సప్లిమెంటరీ పరీక్షల ఫీజును సంబంధిత సబ్జెక్టు పరీక్షకు రెండు రోజుల ముందు కూడా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు చెల్లించవచ్చు. అలా ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజుల్ని చెల్లించిన వారి నామినల్ రోల్స్ జూన్ 14వ తేదీన ప్రధానోపాధ్యాయులు డిఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఆలస్య రుసుముతో పరీక్షలకు హాజరైన విద్యార్థుల నామినల్ రోల్స్‌ను డిఈఓలు జూన్18లోగా పంపాల్సి ఉంటుంది.

**పరీక్ష ఫీజులు ఇలా...**

అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మూడు సబ్జెక్టుల వరకు రూ.110 ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ పరీక్షలకు హాజరైతే రూ.125 చెల్లించాలి.పరీక్షల నిర్వహణ షెడ్యూల్‌లో ప్రకటించిన తేదీల్లో ఏవైనా పబ్లిక్ హాలీడేలు వస్తే మరుసటి రోజుకు గడువు వర్తిస్తుంది. ఫీజుల చెల్లింపుకు ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.